నవతెలంగాణ
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 05 ఏప్రిల్ 2023




టీ డయాగ్నస్టిక్ ద్వారా 57 రకాల పరీక్షల నిర్వహణ : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఏర్పాటు చేసిన టీ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 57 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ డయాగ్నస్టిక్ కేంద్రాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో నూతనంగా కలెక్టర్ నిధుల నుండి మంజూరు చేసిన అంబులెన్స్ ను కలెక్టర్ పరిశీలించి, 24 గంటలు ఆసుపత్రి ఆవరణలో అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, అంబులెన్స్ డ్రైవింగ్‌లో తగిన శిక్షణ పొందిన ఇద్దరు డ్రైవర్లను నియమించాలని, అంబులెన్స్ నిర్వహణకు అయ్యే ఇంధనం ఖర్చును కలెక్టరేట్ నిధుల నుంచి ప్రత్యేకంగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ డయాగ్నస్టిక్ సెంటర్ ను పరిశీలించి నూతన సిబ్బందితో వారు అందించాల్సిన సేవల పై పలు సూచనలు చేశారు. టీ డయాగ్నస్టిక్ కేంద్రం లో పరికరాల ఇన్స్టాలేషన్ పూర్తిచేసి వచ్చే సోమవారం నుండి అన్ని వైద్య పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల సమయం తీసుకుని త్వరలో అధికారికంగా ప్రారంభోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. సిబ్బంది 57 రకాల పరీక్షల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుతం 3 నెలలకు సరిపోయె టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. వీటి స్టాక్ పై నిరంతరం పర్యవేక్షిస్తూ లోటు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రెగ్యులర్ స్టాక్ నిర్వహణ పకడ్బందీగా చేయాలని, యంత్రాల పనితీరు నిరంతరం పరిశీలించాలని, చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే త్వరితగతిన పరిష్కరించి నిరంతర సేవలు అందించాలని అన్నారు. ముందస్తు అనుమతి తీసుకుని మాత్రమే సిబ్బంది సెలవు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రైవేటు ల్యాబుల పై నిఘా ఉంచాలని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులు పరీక్షల నిర్వహణ కోసం ఇకపై ప్రైవేటు ల్యాబ్‌లకు ఎట్టి పరిస్థితులలో రిఫర్ చేయవద్దని అన్నారు. ప్రభుత్వ పరిధిలోనే ఉచితంగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అనంతరం భూపాల పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కేంద్రాన్ని పరిశీలించి వైద్య అధికార్లకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య మహిళా కేంద్రం ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి మంగళవారం జిల్లాలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య మహిళా కేంద్రాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో 57 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా క్యాన్సర్ నిర్ధారణ కోసం క్లినికల్ పరీక్షలు నిర్వహించి లక్షణాలు ఉన్న అనుమానితులను తుది పరీక్షలకు రిఫర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ తిరుపతి, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ భూములపై ఆర్డిఓ ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు




మండల కేంద్రమైన తాడిచెర్లలో కాపురం ఓసీపీ బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ సైట్ కోసం 7.26 ఎకరాల భూమికి సంబంధించిన రైతులు, కాపురం అబాధికి సంబంధించిన రైతులతో మంగళవారం భూపాలపల్లి ఆర్డిఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి నోటిఫికేషన్ జాబితా చదివి వినిపించారు. ఇందుకు ఆర్అండ్ఆర్ సైట్ భూములను తమకు తెలియకుండానే సేకరించడమే కాకుండా నోటిఫికేషన్ వేయడం సరికాదన్నారు. తమ ప్రాణాలు పోయిన తమ భూములు ఆర్అండ్ఆర్ సైట్ కు ఇవ్వమని రైతులు తూండ్ల రాజయ్య, తూండ్ల సమ్మయ్య, తూండ్ల తిరుపతి, రాగం రమేష్ మండిపడ్డారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు వెంటనే సేకరించి పరిహారం అందించాలని కోరారు. మానేరు బ్రిడ్జి నుంచి తాడిచెర్ల ఉర చెరువు వరకు వెంటనే తారు రోడ్డు వేయాలని, దుమ్ముతో ఇబ్బందులకు గురువుతున్నట్లుగా గ్రామస్తులు వాపోయారు. డేంజర్ జోన్ ఇండ్లు, రోడ్డు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకపోతామని, నిర్వాసితులందరికి న్యాయం చేస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య వార్డు సభ్యుడు బండి స్వామి,గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక కోడ్లు రద్దు చేయాలి : సీఐటీయూ

- నేడు పార్లమెంట్ ఎదుట మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ

నవతెలంగాణ-కాజీపేట



కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తుందని కార్మిక వ్యతిరేక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆల్ ఇండియా కిసాన్ సభ వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం 500మంది కార్మికులు కాజీపేట రైల్వే స్టేషన్‌లో తెలంగాణ ఎక్స్ ప్రెస్‌లో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక కర్షక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కొత్త చట్టాలను తీసుకొవచ్చారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకి మద్దతు ధర ఇచ్చి స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించి సంవత్సరానికి 200 దినాలు రోజుకు రూ.600 వేతనాన్ని ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కనీస పెన్షన్ నెలకు రూ.10వేలు ఇవ్వాలని, దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి, వేల్పుల సారంగపాణి, బండి పర్వతాలు, కె లింగయ్య పుల్ల అశోక్, బొల్లారపు సంపత్, రాంచందర్, సంగాల మ్మెగిళి, కల్పన, పద్మ, సునీత, సారయ్య పాల్గొన్నారు.

తునికాకు బోనస్ జమ చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



తునికాకు బోనస్ డబ్బులను వెంటనే కూలీల ఖాతాలో జమ చేయాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పస్రా ఎఫ్ డి ఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి ఎఫ్‌డిఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కూలీలకు బోనస్ కింద 2016 నుండి 2022 వరకు బోనస్ రూ.200 కోట్లు ప్రభుత్వం విడుదల చేసి నెల రోజులు దాటినా నేటికీ కూలీల అకౌంట్లో డబ్బులు జమ కాలేదన్నారు. ఫారెస్ట్ అధికారులు గ్రామ గ్రామాన తిరిగి అకౌంట్లు సేకరించారని, డబ్బులు ఎక్కడ ఆగిపోయాయో కూలీలకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎంత బోనస్ వచ్చిందో పేర్కొంటూ గ్రామగ్రామాన ప్రచారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు గొంది రాజేష్, మండల నాయకులు గుండు రామస్వామి, సామ చంద్రారెడ్డి, కడారి నాగరాజు, మారబోయిన సారయ్య, అల్లం లక్ష్మి నరసయ్య చేల ఎర్రక్క, ఆగబోయిన సుమలత, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోనిఅంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారండాక్టర్ ప్రమోద్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి సిపిఆర్ పైశిక్షణ అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా చిన్న పెద్ద తేడా లేకుండా గుండెపోటు రావడం జరుగుతుందని, ఆ సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు

గాంధీనగర్ ప్రభుత్వ భూముల్లో రియల్ దందా

- గుంటకు రూ.12లక్షల నుండి రూ.20 లక్షల చొప్పున విక్రయాలు
- చోద్యం చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-గణపురం



మండల పరిధి గాంధీనగర్, మైలారం, కర్కపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో రియల్ దందా కొనసాగిస్తున్నారు. గుంటకు రూ.12లక్షల నుండి రూ.20 లక్షల చొప్పున విక్రయిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో గాంధీనగర్ గ్రామంలో ఎటువైపు చూసిన ప్లాట్లుగా విభజించి హద్దురాళ్ళు పాతుతున్నారు. మరికొందరు చిన్న రూమును ఏర్పాటు చేసుకొని ఇంటి పన్ను కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గాంధీనగర్ గ్రామం మొత్తం ప్రభుత్వ భూమి కావడం ఎవరు పడితే వారు ఇష్టం ఉన్నంత భూమిని ఆక్రమించుకొని రియల్ దందా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే రియల్ దందా కొనసాగడంతో చుట్టుపక్కల గ్రామాల వారు ఎంత పడితే అంత డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. గాంధీనగర్ గ్రామం జంక్షన్ కావడం ఈ గ్రామంలో జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్, జిల్లా కోర్టుకు భూమిని కేటాయించడం, ఫైర్ స్టేషన్ కు భూమిని కేటాయించడం, జిల్లాలో ముఖ్యమైన ఆఫీసులో గుట్టపైన పడుతుండడంతో ఈ గ్రామం అభివద్ధి చెందుతోంది. ఈ ఉద్దేశంతో చాలామంది గాంధీ నగర్ గ్రామంలో భూములు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం రెడీమిక్స్ ముందు ఖాళీ స్థలంలో ఏకంగా ప్లాట్లను పెట్టి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారు. గుట్టకు వెళ్లే సిసి రోడ్డుపై పుట్టగొడుగుల్లా ఇంటి నిర్మాణాలు చేపట్టారు. చిన్నచిన్న గదులు నిర్మించారు. డాంబర్ ప్లాంట్ సమీపంలో ఏకంగా వెంచర్ ఏర్పాటు చేశారు. గాంధీనగర్ గ్రామం ఊరంతా ప్రభుత్వ భూమి కావడం ఆ గ్రామస్తులు పలుమార్లు తమ గ్రామం ప్రభుత్వ భూమిగా ఉందని తమకు ప్రభుత్వం రెగ్యులేషన్ చేయాలని పలుమార్లు ధర్నాలు చేశారు. అయినప్పటికీ కొందరు రాజకీయ అండ దండలతో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని రియల్ దందాను కొనసాగిస్తున్నారు. 204 సర్వే నెంబర్లు లో పుట్టగొడుగుల్లా ప్లాట్లను పెట్టి అమ్ముతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గాంధీనగర్ గ్రామంలో వెలిసిన అక్రమంగా ఇంటి నిర్మాణా లను ప్లాట్లుగా విభజించిన హద్దు రాళ్ళను పరిశీలించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గాంధీ నగర్‌లో భూ సెటిల్మెంట్ల ముఠా

గాంధీనగర్ గ్రామంలో భూములకు రెక్కలు రావడంతో జోరుగా భూ పంచాయతీలు జరుగుతున్నాయి. గ్రామంలో కొందరు చోటామోటా నాయకులు ముఠాగా ఏర్పడి సెటిల్మెంట్ల పర్వం కొనసాగిస్తున్నారు. పంచాయతీ పెట్టించడం భారీ వంతే. పంచాయతీ లు చేయడం వారి వంతే. గా కొనసాగిస్తున్నారు. భూ పంచాయతీలో ఈ పెద్ద మనుషులు గిప్పుగా అందులోంచి కొంత భూమిని తీసుకొని పంచాయతీలు చేస్తున్నారు. పెద్దమనుషులుగా అవతార మెత్తిన చోటామోటా నాయకులు భూ పంచాయతీలను గుత్తాలు గా పట్టుకొని సెటిల్మెంట్లు చేస్తున్నారు. గాంధీనగర్ జంక్షన్ కావడంతో ఆ గ్రామంలో అన్ని ఆఫీసులో పడుతుండడంతో ఆ ప్రాంతం పారిశ్రామిక ప్రాంతంగా అభివద్ధి చెందే అవకాశం ఉండడంతో భూ పంచాయతీలు భారీగా జరుగుతున్నాయి. భూ పంచాయతీల కోసం పెద్దమనుషుల వద్దకు వెళితే ముందుగానే ఆ ముఠా ఇరుపక్షాలతో ఒప్పందం కుదుర్చుకొని ఈ భూమి పంచాయతీ చేస్తే తమకు 10 గుంటల చొప్పున భూమి ఇవ్వాలంటూ ముందే ఒప్పందం కుదుర్చుకొని భూ పంచాయతీలు కొనసాగిస్తున్నారు. పంచాయతీ అయ్యాక వారి ఒప్పందం ప్రకారం ఆ భూమిని తీసుకొని వాటిని కూడా వాళ్ల ప్లాట్లుగా విభజించి అమ్ముతున్నారు. మరికొందరైతే భూ పంచాయతీ భూమిని తక్కువ ధరకు ఆ ముఠా కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించి అధిక ధరలకు అమ్ముతున్నారు. ఒక భూమిలో పంచాయతీ చేసిన పెద్దమనుషులు 12 గుంటల భూమి ముగ్గురు వ్యక్తులు తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రశ్నా పత్రాల లీకేజీ పునరావతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - ములుగు



రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజీ సంఘటనలు పునరావతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ వైవి గణేష్‌తో కలిసి కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు రోజులుగా 10వ తరగతి ప్రశ్నా పత్రాలు లీకేజీ కావడం పట్ల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్,ఎస్పీలు అప్రమత్తం కావాలని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి సంఘటన పునరావతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ లో దాదాపు 57 వేల మంది విధులు నిర్వహిస్తున్నారని, ఒకరిద్దరు చేసిన తప్పిదాలతో పిల్లలు, తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో అత్యంత కఠినంగా 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి జిల్లా కలెక్టర్‌లు, తహసిల్దార్ లు సైతం సెల్ ఫోన్ తీసుకోని వెళ్ళవద్దని తెలిపారు. 10వ తరగతి జవాబు పత్రాల రవాణా సమయంలో స్థానిక పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. మిగిలిన 4 పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో అదనపు పేట్రోలింగ్ చేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ లకు పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల పై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, విద్యా శాఖ పరిధిలో ఉన్న ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సెంటర్ వద్ద ఇద్దరు కానిస్టేబుల్ చొప్పున గేట్ దగ్గర ఐడి కార్డుతో డ్యూటీలో ఉండేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ పరీక్ష సెంటర్ లోపలికి అనుమతించరాదని అన్నారు. ఒకవేళ సెల్ ఫోన్లు దొరికినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. జవాబు పత్రాల తరలింపు కోసం పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఆర్ఓ కే రమాదేవి, ఆర్డెడి రాజీవ్, డిఈఓ పానిని, జయదేవ్, క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో ప్రశ్న పత్రాల లీకేజీ సంఘటనలు పునరావతం కాకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 20 పరీక్ష కేంద్రాల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఇకముందు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతించవద్దని, జవాబు పత్రాల తరలింపు కోసం పోస్టల్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి రామ్ కుమార్, విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో ఉచిత కంటి పరిక్షా శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ హంటర్ రోడ్‌లోని శ్రీ అభ యాంజనేయస్వామి కాలనీలో శ్రీ అభయాంజ నేయ స్వామి కాలనీ కమిటీ అధ్వర్యంలో ఆకృతి అవెన్యూ అపార్ట్‌మెంట్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. 130 మంది కాలనీవాసులకు డాక్టర్ బొమ్మగాని రోహిత్ కుమార్, రీజనల్ కంటి దావకాన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కత్తి రమేష్ ఆరోగ్య సిబ్బంది పరీక్షలు చేసి ఉచిత కళ్లద్దాలు, మందులు అందజేశారు. ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం సంక్షేమంతో పాటు ఆరోగ్య సమాజం నెలకొల్పాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారని అన్నారు. కాలనీవాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి కాలనీ కమిటీ అధ్యక్షులు పేర్కారి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్ రావు, కోశాధికారి ప్రకాష్, ఉపాధ్యక్షులు విభద్రయ్య కాలనీ కమిటీ కార్యవర్గ సభ్యులు కత్తి రమేష్ తుమ్మ పిచ్చిరెడ్డి, కంజర్ల వసంతరావు మురళీధర్ రావు, రాజేశ్వరరావు ఆకృతి అవెన్యూ అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు తిరునగరి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి సంపత్ రావు, యుగంధర్ రెడ్డి, పద్మజ, భవాని పూర్ణచందర్ హనంకొండ డీఎంహెచ్ఓ సాంబశివరావు, జిల్లా కంటివెలుగు కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతించవద్దు

- వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-హన్మకొండ



అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలసమైన స్టయి ఫండరీ సబ్ ఇన్స్పెక్టర్ల రాత పరీక్షకు అనుమతించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. స్టయిఫండరీ ట్రైనీ సబ్-ఇన్‌స్పెక్టర్లు (సివిల్)తోపాటు ఎస్ఐ ఐటీ, కమ్యూనికేషన్స్, పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ట్రైనీ సబ్- ఇన్‌స్పెక్టర్లు, ఫింగర్ ప్రింట్స్ ఏఎస్ఐ పోస్టులకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక బోర్డ్ అధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదిల్లో వరంగల్ నగరంలో నిర్వహించబోయే తుది రాత పరీక్షల నిర్వహణపై మంగళవారం సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడారు. పరీక్షలు సజావు నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. రెండు రోజుల పాటు 21 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు ఎస్ఐ తుది రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలకు మొత్తం 14వేల380 అభ్యర్థులు హజరవుతుండగా ఇందులో 3వేల 315 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారన్నారు. పరీక్షలను సజావుగా సాగేందుకుగాను పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సంబంధిత అభ్యర్థులకు హాల్ టికెట్ల ప్రక్రియ కూడా ప్రారంభమయిందని అన్నారు.

అభ్యర్థులు పరీక్ష ప్రారంభ సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి హజర్ కావాలల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు పోలీస్ నియామక బోర్డు జారీచేసిన హల్ టికెట్‌తో బ్లాక్ గానీ బ్లూ బాల్‌పాయింట్ పెన్ను మాత్రమే తీసుకరావల్సి ఉంటుందన్నారు. సెల్‌ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఖరీదైన వస్తువులు, బ్యాగులను పరీక్ష కేంద్రానికి అనుమతింబడవని అన్నారు. ఇన్విజిలేటర్లకు అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేసే విధానంపై తగు శిక్షణ అందజేయాలన్నారు. ఇన్విజిలేటర్లకు సంబంధించిన సెల్ఫోన్లను కూడ పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని పరీక్ష కేంద్రాల్లోకి మీడియా ప్రతినిధులను అనుమతించవద్దని అన్నారు. ఈ కార్యక్రమములో క్రైమ్ డీసీపీ మురళీధర్, ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, రీజినల్ కార్డినేటర్ ఆనంద్ కిషోర్ కోలా, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీ కిరణ్ కుమార్, ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ భాస్కర్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



బంజారా భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలో బంజారా భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. దీంతో బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ నిధుల మంజూరు కి కషి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో పాలాభిషేకం చేసి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ సంతోష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు బానోత్ రాజు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ముఖ్య నాయకులు జమ్ములాల్ నాయక్, పట్టణ అధ్యక్షుడు బానోత్ దేవేందర్ నాయక్, రామన్న గూడెం సర్పంచ్ బిక్యా నాయక్, జిల్లా ముఖ్య నాయకులు నంగవత్ రాజేందర్ నాయక్, భాస్కర్ నాయక్, మహేశ్వర్ నాయక్, లవుడియా భద్రు భావుసింగ్ నాయక్, చందన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై 'పోస్టుకార్డు' ఉద్యమం

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సూచనల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు లోక్‌సభ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై కాంగ్రెస్ పార్టీ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ రాహుల్ గాంధీ విషయంలో మోదీ కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అదానీ, మోదీల బంధం బయట పడుతుంది అని మోడీ కి భయం పట్టుకుందని అన్నారు. ప్రపంచ ధనికుల్లో 2014 లో అదానీ 609 స్థానం లో ఉంటే ఇప్పుడు రెండో స్థానంలోకి అదానీ ఎలా వచ్చారని, మోదీ విదేశీ పర్యటనలకు అదానీ సౌకర్యాలు సమకూరుస్తారని, అందుకే దేశం, బయటి దేశాల్లో కూడా కాంట్రాక్టులు అదానీకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఎప్పుడో మాట్లాడిన మాటలను సాకుగా చూపి శిక్ష వేయించారని మండిపడ్డారు. అనర్హత వెనుక రాజకీయ కుట్ర ఉందన్న విషయం అందరికీ అర్థమైందన్నారు. ఈ పోస్టు కార్డు ఉద్యమం ద్వారా దేశ ప్రజలందరినీ ఏకం చేస్తామన్నారు. నెల రోజుల పాటు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని సీతక్క స్పష్టం చేశారు.

నల్లెల జ్ఞాపకార్థం చలి వేంద్రం ప్రారంభం

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా హాస్పటల్ ఎదుట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలి వేంద్రంను ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించి మాట్లాడారు. నల్లెల కుమారన్న మరణం కాంగ్రెస్ పార్టీ కి ములుగు ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. కుమారన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు పోతామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా ఎండీ అప్సర్ పాషా, జెడ్పీటీసీ నామ కరం చంద్ గాంధీ,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, బండి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్, చాద మల్లన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, సర్పంచులు గండి కల్పన కుమార్,ఎండీ అహ్మద్ పాషా, పసుల సాంబయ్య,రత్నం భద్రయ్య, ఎంపీటీసీ మవురాపు తిరుపతి రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మషిన పెల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే వారితో సమన్వయంగా ఉండాలని తెలిపారు. శిబిరానికి వచ్చిన వారి ని పరీక్షించి కంటి అద్దాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడారు. కంటి వెలుగు శిబిరానికి ప్రజలు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రవి. ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి. పాల్గొన్నారు

సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

నవతెలంగాణ - కాటారం

మండలంలో చేపడుతున్న కంటి వెలుగు పరీక్షల కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కాటారం ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. ఇబ్రహీం పల్లి లో గ్రామంలో కంటి పరీక్షల కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధబ్బెట సరోజన , గ్రామ కార్యదర్శి జిల్లాల శేఖర్, క్యాంపు ఇన్చార్జి డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



పనుల్లో వేగం పెంచాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ -మల్హర్‌రావు

పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కురాకుల స్వర్ణలత పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు.తాడిచెర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ముందు రోడ్లు,విద్యుత్,డ్రైనేజీ కాల్వలు,ప్రభుత్వ భవనాలను నిర్మాణం చేపడుతున్న ఆర్అండ్ఆర్ సైట్ ను ఆమె పరిశీలించారు.పనులు చేపట్టిన గుత్తేదారు పనుల్లో నాణ్యత పాటించకపోవడం, జాప్యం చేయడం,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు,గుత్తేదారుపై మండిపడ్డారు.



పల్లెదవాఖాన సేవలు వినియోగించుకోవాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజెన్సీ మహిళలు ఎదిరా వైద్యశాలలో ఉన్న పల్లెదవాఖానా సేవలను వినియోగించు కోవాలని డీఎంహెచ్ఓ అప్పయ్య సూచించారు. ప్రతి మంగళవారం ఎదిరా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న పల్లెదవాఖానా సేవల వివరాలను ఆయన మంగళవారం పరిశీలించి వైద్య సేవలపై వైద్యాధికారి భవ్యశ్రీని అడిగి తెలుసుకున్నారు. ఎదిరా క్లస్టర్ పరిధి 81మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 12 మంది మహిళల రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ములుగు ఏరియా ఆస్పత్రి రక్త పరీక్షా కేంద్రానికి పంపించారు. వివిధ సమస్యల తో బాధపడుతున్న 11మంది మహిళలను వైద్య సేవల నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి పంపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ అప్పయ్య, జెడ్పీటీసీ పాయం రామణ మహిళకు అందిస్తున్న వైద్య వివరాలను బాధితులతో స్వయంగా ఫోనులో మాట్లాడి వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం వైద్యశాలలో రికార్డులు పరిశీలించారు. పల్లె దవాఖాన సేవలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రతి కూలికి పని కల్పించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలికి పని కల్పించాలని ఎంపిడిఓ నరసింహమూర్తి పంచాయతీ కార్యదర్శి నరేశ్‌ను ఆదేశించారు. మంగళవారం వళ్ళేంకుంట గ్రామపంచాయతీలో రికార్డులు తనిఖీ చేపట్టారు. వేసవి ప్రారంభమైనందున ప్రతి ఒక్క కుటుంబానికి 100 రోజుల పని అవకాశం కల్పించాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీలో నర్సరీ, పల్లె ప్రకృతి వనం ప్లాంటేషన్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో టిఏఈ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా.. లారీ పట్టివేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మల్లారం క్వారీ నుంచి అక్రమంగా నడుస్తున్న ఇసుక లారీని జాయింట్ కలెక్టర్ పట్టుకొని కొయ్యూర్ పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా,జీరో ఇసుక దందా చేస్తున్నట్లుగా సమాచారంతో అక్రమ ఇసుకను పట్టుకున్నట్లు తెలిసింది. అక్రమ ఇసుక దందా కొద్దిరోజులుగా యథేచ్ఛగా కొనసాగుతున్న స్థానిక అధికారులు చోద్యం చూస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవాతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని ఉప్పేడు వీరాపురం గ్రామానికి చెందిన కె.ప్రశాంత్(22) మంగళవారం విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై తిరుప తిరావు తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్ వైరు తగిలి ప్రమాదానికి గురాయ్యాడు. అతన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి అంజలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న టీఎస్‌పిఎస్‌సీ మెంబర్

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వార్లను మంగళవారం టీఎస్‌పిఎస్‌సీ మెంబర్ సుమిత్రా ఆనంద్ తనోబా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ధరణి పోర్టల్ రద్దు చేయాలి : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



రైతన్నకి శాపంగా మారిన ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. భూమి మోకాపై ఒక రైతు ఉంటే పట్టా మరో రైతు పేరు మీద ఉందని రైతుబంధు ఇంకో రైతుకు పడుతుందని అన్నారు. ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2018లో రెండో సారి గద్దెనెక్కిన కేసీఆర్ ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా, పట్టాలు అందించకుండా, రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. పంట పెట్టుబడికై రైతు బంధు పథకాన్ని అమలుచేసి వందల, వేల ఎకరాల భూస్వాములను పెంచిపోషిస్తూ చిన్న సన్నకారు రైతులను దగా చేస్తున్నారన్నారు. కౌలు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా, పంట కొనుగోలు సమయంలో కోత విధిస్తున్న మిల్లర్లకు కొమ్ము కాస్తున్నారని అఆట్నరు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి గోదావరి జలాలను మేడిపెల్లి, మేడిగడ్డ లోని వారి స్వంత భూములకు తరలిస్తూ స్థానికులకు నీరందించట్లేదన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తో కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రశ్నించినందుకే జైలు ఫైన్‌లు అంటూ రాజ్యాంగాన్ని కాలరాస్తుందన్నారు. రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ చూసి పార్లమెంటు సభ్యత్వ రద్దుకు పూనుకుందన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే 2 లక్షల ఋణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు ఉన్నవారికి 12000 రూపాయలు, రైతు బంధు 15000 రూపాయలు, కౌలు రైతుకు కూడా రైతు బంధు కల్పిస్తాం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తదితరవి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, జాలపు అనంత రెడ్డి, ఎండి. అఫ్సర్ పాషా, కష్టా రెడ్డి, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి వల్లేపల్లి శివయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే : మాజీ ఎమ్మెల్సీ బాలసాని

నవతెలంగాణ-వాజేడు



నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించామని, అయినా నియోజకవర్గ సమస్యలపై శాసనసభలో కానీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం మీద నిందలు వేయడం తప్ప నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిందేమి లేదని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం వాజేడు మండలం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే, భద్రాచలం నియోజకవర్గంలో మాత్రం ప్రతిపక్ష ఎమ్మెల్యే వుండటం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే నియోజకవర్గ అభివద్ధి సమస్యలపై శాసనసభలో మాట్లాడిన పరిస్థితి లేదని అన్నారురు. నిధుల కేటాయింపునకు ప్రభుత్వాన్ని కోరిన దాఖలు లేవని అన్నారు. వాజేడు మండలంలోఅభివృద్ధి పనులకు ఎదురైనా సమస్యలపై జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయలేని స్థితిలో స్థానిక ఎమ్మెల్యే ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. భద్రాచల నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ద్వారా అభివృద్ధి జరుగుతుందని, ప్రతి కార్యకర్త పని చేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. దళితబంధు పేరుతో నియోజకవర్గం లో కాంగ్రెస్ నాయకులు డబ్బులు దండు కున్నారని, కానీ, అర్హులైన వారికే దళిత బందు వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ప్రతిపాదనలు చెల్లవని, దళిత బందు ఆన్లైన్ చేయడం కలెక్టర్ ఎంపిక ద్వారా అర్హులైన వారికీ వస్తాయన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి ఆ ఇద్దరు దూరం

ఇటీవలే ఆత్మీయ సమ్మేళనం పేరుతొ వాజేడు మండలంలో పర్యటించిన మాజీ మంత్రి పొంగులేటి శ్రీనన్న సమక్షంలో ఎంపీపీ జెడ్పీటీసీలు చేరగా నేడు జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి వారు హాజరువ్వలేదు. దీంతో ఎంపీపీ పై అవిశ్వాసం పెడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ బాలసాని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, కష్టారెడ్డి గంపా రాంబాబు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



ములుగు జిల్లా వాజేడు వెంకటాపూర్ మండలాల్లో మావోయిస్టులో కరపత్రాలు వేసి గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించడం, బెల్లంపల్లి ఎమ్మెల్యే అతని అవినీతిపై హెచ్చరికలు చేయడంతో పోలీస్ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు పోలీసులు అప్రమత్తమయ్యారు. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మంగళవారం కాటారం ఎస్పీ రామ్మోహన్ రెడ్డి మహదేవపూర్ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి అనుమానితులను అదుపు తీసుకొని ప్రశ్నించే వదిలిపెట్టారు. మహాదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు కల్వర్టులను తనిఖీ చేశారు. కుదురుపల్లి వద్ద వాహనాల తనిఖీలు, కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. మహదేవపూర్ నుండి ముకునూరు వరకు తనిఖీలతోపాటు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మహదేవపూర్ ఎస్ఐ రాజకుమార్ కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణరావు, పలిమెల ఎస్ఐ అరుణ్‌కుమార్, స్థానిక సీఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

నర్సరీ, కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీ సీఈవో పరిశీలన

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లో కంటివెలుగు శిబిరం. నర్సరీని మంగళవారం జడ్పీ సీఈవో రఘువరన్. డిఆర్డిఓ పిడి పురుషోత్తం. పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీలో నూరు శాతం మొక్కలు బ్రతికే విధంగా చూడాలన్నారు. నర్సరీ పై ఎవరు నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. అనంతరం లక్ష్మారెడ్డి పల్లెలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగులో వైద్య సేవ చేసుకునేలా కృషి చేయాలన్నారు. వారివెంట స్థానిక సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఉపసర్పంచ్ మోలుగూరి రాజు. పంచాయతీ సెక్రటరీ పారనంది సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవపూర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవ్ పూర్ లో శ్రీ సీతారామ సేవాసదన్, మంథని వారి ఆర్థిక చేయూతతో నిర్మించిన ప్లాంట్‌ను మంగళవారం శ్రీ సీత రామ సేవాసదన్అధ్యక్షులు హరిబాబు, కోశాధికారి హరి ఆధ్వర్యంలో ప్రారంభించారు. రూ.1,60,000తో నిర్మించిన వాటర్ ప్లాంట్‌కు సేవాసదన్ వారు రూ.80,000 ఆర్థిక సాయం కళాశాల రూ.80 వేలతో నిర్మించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం తెలిపారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2001 వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ శ్రీ సీత రామ సేవా సదన్ ఏటా విద్య, వైద్య సదుపాయాలను బలోపేతం చేయడానికి తమ వంతు రూ.రెండు లక్షలు ఆయా సంస్థలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కోశాధికారి హరి మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చి సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జడ్పిటిసి గుడాల అరుణ మాట్లాడుతూ అడగగానే సహాయం అందించిన సేవాసదన్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ కళాశాల చరిత్రలో ఈరోజు శుభ దీనమని సర్వప్రాణులకు నీరే ప్రాణదారమని పేర్కొన్నారు. ఈ ప్లాంట్ రావడానికి కృషి చేసిన డాక్టర్ పోరిక రాజు మాట్లాడుతూ.. శ్రీ సీత రామ సేవాసదన్ సేవలు కొనియాడారు. అనంతరం కళాశాల నేమ్ బోర్డు ఆవిష్కరించి అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జన్ను విజయ్ కుమార్, రమేష్ మున్నయ్య, డాక్టర్.శ్రీనివాస్, రజిత, రాజేందర్, పరుశురాములు, రమేష్, అస్రా,నాన్ టీచింగ్ స్టాఫ్ వేణుగోపాల్, వెంకటయ్య, రవీందర్,కరీంబి,శివ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

డీసీసీబీ డైరెక్టర్ రమేష్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - ములుగు



వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ మాడుగుల రమేష్ తండ్రి మాడుగుల ఓదెలు అకాల మరణం చెందారు. విషయం తెలుసుకొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మంగళవారం వారి స్వగ్రామంలో ఓదెలు పార్థివదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామని వారికి మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ళ రామాచారి,సీనియర్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, డోలి శ్రీనివాస్,బోడ రాములు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావేటి మల్లయ్య, రామచందర్, వెలుతుర్ల పల్లె సర్పంచ్ జగన్ మోహన్ రావు, వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, వెంకటాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మేడారంను అడిషనల్ కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారాన్ని టూరిజం విలేజ్‌గా గుర్తించడానికి త్వరలో కేంద్ర అధికారుల బృందం రానున్నందున ముందస్తుగా మంగళవారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఆర్ఓ కుతాటి రమాదేవి, స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్ తో కలిసి మంగళవారం మేడారాన్ని సందర్శించారు. మేడారంలోని వనదేవతల చరిత్ర, మేడారం యొక్క భౌగోళిక పరిస్థితులు, ఆదివాసీల జీవన విధానం తదితర అంశాలను తెలుసుకున్నారు. మేడారం గ్రామాన్ని, మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను టూరిజం ప్రదేశాలుగా గుర్తించడానికి కేంద్ర అధికారుల బందం రానున్నందున మేడారం సందర్శించి, మొదట మేడారంలోని సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం వనదేవతలకు పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎం పి ఓ శ్రీధర్, ఫోటో కాల్ అధికారి బొప్ప సమ్మయ్య, రెవెన్యూ అధికారి సునీల్, సార్లమ్మ పూజారి కాక కిరణ్, పూజార్లు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలోని వనదేవతలను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి, హై పవర్ కమిటీ చైర్మన్ జస్టిస్ జి శ్యాం ప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయ సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు హైకోర్టు జడ్జి శ్యాం ప్రసాద్ కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వనదేవతల ప్రసాదం బంగారం(బెల్లం) అందించారు. వనదేవతలను దర్శించుకోవడం మహాభాగ్యంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య పూజారులు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.



గురుమూర్తి కుటుంబానికి పంచాయతీ కార్యదర్శుల సంఘం చేయూత

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని మంగపేట మండలంలో బుచ్చంపేట గ్రామ పంచాయతీ జూనియర్ పంచాయతీ కార్యదర్శి (అవుట్సోర్సింగ్) పంచాయతీ సెక్రెటరీ బండ్ల గురుమూర్తి లారీ ప్రమాదంలో ఈ సంవత్సరం మార్చి 8న మృతి చెందిన విషయం తెలిసిందే. వారి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతని మృతితో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయుటలో భాగంగా ములుగు జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు పోలు రాజు రూ.3 లక్షలు బండ్ల గురుమూర్తి ఇద్దరు ఆడపిల్లల పేరుమీద పోస్ట్ ఆఫీస్ కమలాపురం లో సుకన్య సమృద్ధి యోజన పథకం లో డిపాజిట్ చేసి డిపిఓ కే వెంకయ్య చేతుల మీదుగా మంగళవారం మృతుడి భార్య పుష్పకు అందించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఆ కుటుంబానికి పంచాయతీ కార్యదర్శులు అండగా నిలిచి ఆదుకోవాలని కోరారు. సహకరించిన జేపీఎస్‌లకు, ఆడిటర్స్ కు ఎన్జీవోస్ సభ్యులకు, ప్రభుత్వ టీచర్లకు జూనియర్ అసిస్టెంట్ అందరికి జిల్లా అధ్యక్షులు రాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పెంట రఘు, పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యదర్శి రబ్బాని, ఎంపీడీవో శ్రీధర్, సూపరిండెంట్ సుదర్శన్, పిఎస్ ఎంపిఓ శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలతో వృధాగా పోతున్న నీరు

నవతెలంగాణ-వాజేడు



లీకేజి కారణంగా మంచి నీరు వృధాగా పోతున్న ఘటన వాజేడు మండలం మొరుమూరు పంచాయతీలో మొరుమూరు కాలనీ గ్రామంలో చోటుచేసుకుంది. ప్రధాన రహదారి పక్కన పైపుల లీకేజీల కారణంగా గంటలకు తరబడీ మంచి నీరు వృధాగ పోతోంది. దీనిని అధికారులు అడ్డుకట్ట వేసి మండలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



తుమ్మలకుంటలో ఉపాధి పనులు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్విని యోగం చేసుకోవాలని లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి అన్నారు. మంగళవారం తుమ్మలకుంటలో పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్ తో కలిసి ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈసందర్భంగా గట్టుకుమారస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎండలుఎక్కువ అవటంతో మంచినీళ్లు,మజ్జిగ, సౌకర్యాలు కల్పించాలని,కొలతల ప్రకారంకూలీ అందజేయా లని కోరారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరు శాతాన్నిపెంచేలాచర్యలుతీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



సూపరింటెండెంట్‌కు మాదిగ దండోరా నాయకుల సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా నియమి తులైన జీడి తిరుపతిని మాదిగ దండోరా నాయకులు సన్మానించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల మహేష్ మాట్లాడుతూ... దళిత బిడ్డ ఆస్పత్రికి సూపరింటెండెంట్‌గా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి షీలపాక హరీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్, జై భీమ్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం బిక్షపతి, జిల్లా నాయకులు మడిపెల్లి సుమన్,పసుల కుమార్, నగేష్ పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాలను తాసిల్దార్, ఎస్సై తనిఖీ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం, తాడ్వాయి ఇందిరానగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న, రెండు పరీక్షా కేంద్రాలను స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేశ్వరరావులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు బాగా రాసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కాగా తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించి, భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ పరిశీలన

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రలను తహశీల్దార్ గూడూరి లక్ష్మణ్ ఎస్సై అశోక్ లు పరిశీలించారు. పరీక్షలకు 144 విద్యార్థులకు గాను 143 విద్యార్థులు హాజరయ్యారు. ఆర్ఐ కిసరి రాజు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్ రమణయ్యకు పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ఇటీవల రెండు వారాల క్రితం (సుమారు 14 రోజులు)వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై కోతులను తప్పించబోయి ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి గాయాల పాలయ్యాడు. అరెపల్లి ఎస్ఎస్ఆర్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న రమణయ్యను ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి లంజపల్లి అనిల్ మంగళవారం కలిసి పరామర్శించారు. రమణయ్య ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమణయ్యకు అధైర్య పడవద్దు అని, త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఉంటావని భరోసా కల్పించారు. వారి వెంట బంధుమిత్రులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో 'సువిద్య' జిల్లాలో మొదటి స్థానం

నవతెలంగాణ-చిట్యాల

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన సువిద్య డిగ్రీ కళాశాల విద్యార్థిని జిల్లాలో మొదటి స్థానం లో నిలిచిందని కళాశాల కరస్పాండెంట్ కందికొండ రాజు మంగళవారం తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ జనవరి నెలలో నిర్వహించిన డిగ్రీ ఫస్ట్ థర్డ్ ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో చిట్యాల లోని సువిద్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గాజుల సింధు భూపాలపల్లి జిల్లాలోని ఫిఫ్త్ సెమిస్టర్ బీఎస్సీ బిజెడ్‌సిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జీపీఏ 9.22 సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి నోముల వేణు, దూడపాక సంతోష్ లోకేందర్ రెడ్డి, ప్రియతమకుమార్ సాంబయ్య, మాసు రమేష్ మమత, స్వాతి, ఝాన్సీ. తోటి విద్యార్థులు తదితరులు విద్యార్థినిపా అభినందించారు.





యువకులకు లెర్నింగ్ లైసెన్సులు అందజేత

నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జీఎంఆర్ఎం ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి ఆధ్వర్యంలో యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇప్పిస్తున్నారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన మండలంలోని మాందారిపేట, గట్లకానీపర్తి, సూరంపేట, కొప్పుల గ్రామాలకు చెందిన యువకులకు మంగళవారం హనుమకొండలోని ఆర్టీవో కార్యాలయం నందు లర్నింగ్ లైసెన్స్ కాపీలను అందించారు. అతి త్వరలో లైసెన్సులు అందజేస్తామని ట్రస్ట్ సభ్యులు ప్రవీణ్ తెలిపారు. ఉచితంగా డ్రైవింగ్ లో శిక్షణ ఇవ్వడం కాక, లైసెన్స్‌లో అందజేస్తున్న జీఎంఆర్ఎం ట్రస్ట్‌కు యువకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మల్లికార్జున్, జంగిలి వెంకటేష్, నిఖిల్, బడుగు అశోక్, సాంబారి వినోద్, దొమ్మటి నరేష్, అరుణ్, సాయి, వినాయక్, కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు,వడ్లకొండ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో పూర్తికానటువంటి సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం వేసవి కాలం దష్ట్యా గ్రామంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఆయన చలివేంద్రారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అత్తి రేవతి, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్ పాలకవర్గం సభ్యులు,అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం నమోదును పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సంగెం



పంటనష్టంఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంటనష్టం ఆన్‌లైన్‌లో నమోదును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల క్షేత్రస్థాయి పరిశీలనతో పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని ఆమె అన్నారు. ఇప్పటివరకు ఎన్ని గ్రామాలలో పంట నమోదు వివరాలను ఆన్లైన్లో నమోదుచేశారని అధికారులను అడగగా వ్యవసాయ శాఖ అధికారి యాకయ్య 8 గ్రామాల్లో పూర్తి అయినట్లు చెప్పడంతో మిగిలిన గ్రామాలు ఒకటి రెండు రోజులలో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొమురయ్య, ఏఎస్ఓ మనీష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న అరూరి

నవతెలంగాణ-ఐనవోలు



బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. వీరికి శాలువాతో సత్కరించి వేదపండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఆవరణలో మొక్కలను నాటి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతిరవీందర్‌రావు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, దేవస్థానం మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, పార్టీ మండల అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల కో-ఆప్షన్ సభ్యులు గుంశావలి, ఆత్మ డైరెక్టర్లు దేవేందర్, కట్కూరి రాజు, దేవికారెడ్డి, కోమలత, మరుపట్ల నరేష్, దుప్పెల్లి కొమురయ్య, పల్లకొండ సురేష్, విజయ్ భాస్కర్, రాఘవులు, అబ్బాస్ అలీ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కత్తి దేవేందర్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీలు కల్పన మధుకర్,సర్పంచులు, బీఆర్ఎస్ నేతలు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



ప్రజలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చు తున్న ఆర్టీసీ బస్సుల సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పరకాల డిపో మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ సేవల కార్యక్రమాన్ని పరకాల డిపో ఆధ్వర్యంలో నిర్వహించారు. వికలాం గులకు ఉచిత బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమన్నారు.ఆటోలలో పరిమితికిమించి ప్రయాణికులను తరలించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం సురక్షితమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సదానందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకొడపాకకు చెందిన ఆటో డ్రైవర్ కొయ్యడ నాగరాజు గత కొన్ని రోజుల నుండి చర్మ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిల చుట్టూ తిరిగినా ఫలితంలేకపోవడంతో ఇటీవల పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుకు భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమారులు శివ, నరేష్ ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడం, కుటుంబ యజమాని మరణంతో ఆ కుటుంబానికి ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. దాతలు ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. 9704940317 కు ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాకలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం సర్పంచ్ రాజిరెడ్డి సందర్శించి పరిశీలించారు. కూలీలందరూమండుటెండలో పనిచేస్తున్నారని వారికి తాగునీరు, మౌలిక వసదుపాయాలు అందించాలని ఫీల్డ్‌అసిస్టెంట్ కుమారస్వామి ని ఆదేశించారు. గ్రామంలో ఉన్న అన్ని గ్రూపు సభ్యులను ఉపాధి పనులకు పిలవాలని సూచించారు. పత్తిపాకలో ఉండే వ్యవసాయ కూలీలు పక్క మండలాలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో గత ఏడాది నలుగురు మరణించగా, ఇటీవల ముగ్గురు కూలీలు మరణించారని గుర్తు చేశారు. కూలీలందరూ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులు చేసుకొని ఇక్కడే లబ్ధి పొందాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దుగ్గొండి



మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో రూ.10 లక్షల విలువ గల సిసి రోడ్ల పనులను ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య మంగళవారం ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సీసీ రోడ్లకోసం ఈజీఎస్ నిధులను కేటాయించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాశంపోషాలు ఎంపీటీసీ మోర్తాల రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మన్ సుకినరాజేశ్వరరావు, ఉపసర్పంచ్ బట్టు పైడి, నాయకులు శోభన్, రాజీరు, రాజేశ్వరరావు, కిషన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుడా చైర్మన్‌ని కలిసిన జీఎంపీస్ సభ్యులు

నవతెలంగాణ-ఐనవోలు

మండలం నుండి అఖిలభారత యాదవ సంఘం రాజారపు రాజు పిలుపు మేరకు మంగళవారం కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా యాదవ సంఘం తరపున కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు, ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు, వార్డ్ మెంబర్ సంఘు శ్రీనివాస్, కావటి బజ్జెల్, బిట్కూరి నాగరాజు, గాజు రాజు,రాజారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక కేంద్రంగా హనుమకొండ నగరం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

రానున్న కాలంలో హన్మకొండ నగరం గొప్ప ఆధ్యాత్మిక నగరంగా విలసిల్లుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 24వ జైన తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు జయంతి సందర్భంగా హనుమకొండలోని అగ్గలయ్యగుట్టపై ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ ఈ నెలలో ఎన్నో మతాలు వర్థిల్లాయన్నారు. జైనం, శైవం, వైష్ణవం, బౌద్ధం ఇలా ఎన్నో చారిత్రక నిర్మాణాలు రూపుదిద్దుకున్నాయని చెప్పారు. జైన మతస్తులకు మహావీర్‌జయంతి ఎంతో ప్రత్యేకమైనదని ధర్మాన్ని ప్రచారం చేసే గురువుగా మహావీరుడు ప్రసిద్ధి చెందాడన్నారు. మానవ జన్మలో పుట్టిన వారు మోక్షాన్ని పొందేందుకు ఐదు ముఖ్యమైన సూత్రాలను వివరించాడు. రాజకుటుంబంలో పుట్టిన తనకు విలాసాలు, సౌకర్యాలకు ఏ మాత్రం లోటు ఉండేది కాదు. అయితే తను ఎప్పటికీ వాటిని కోరుకోలేదు. తనను ఖరీదైనవి ఏవీ ఆకర్షించలేదు. అందుకే తన ఉనికి గురించి తెలుసుకునేందుకు 36 ఏళ్ల వయసులో రాజ్యాన్ని, తన కుటుంబాన్ని, ప్రాపంచిక విధులను వదిలేసి అంతర్గత శాంతి, ప్రశాంతత కోసం అడవికి వెళ్లాడని తను మోక్షం పొందడానికి దాదాపు 12 ఏళ్ల పాటు తపస్సు అనంతరం తనకు జ్ఞానోదయం కలిగిందని 24 తీర్థంకరుడు గా గుర్తింపు పొందాడని వివరించారు. హనుమకొండ అనగానే మనకు కాకతీయులు, వారి పరిపాలనా దక్షత, వీరత్వం , వారి పరిపాలనాకాలంలో కట్టబడిన ఆలయాలు, తవ్వించబడ్డ చెరువులు గుర్తుకొస్తాయి. కానీ వరంగల్ నగరానికి కాకతీయుల కంటే ముందు కూడా చారిత్రాత్మక ప్రాధాన్యత ఉందని అన్నారు.

కాకతీయుల కంటే ముందు రాష్ట్రకూటులు, చాళుక్యులు, శాతవాహనులు ఈ ప్రాంతాన్ని పాలించారు. 1200 ఏళ్ల క్రితమే ఓరుగల్లులో జైన మతం విలసిల్లిందనడానికి ఆనాటి అనేక నిర్మాణాలు, శిల్పాలు నేటికీ సాక్ష్యాలుగా నిలిచిఉన్నాయని అటువంటి సాక్ష్యాలున్న ప్రదేశమే అగ్గలయ్యగుట్ట అని భారతదేశ వారసత్వ నగరాల్లో ఒకటిగా ఎంపికైన వరంగల్ లోని ఈ అగ్గలయ్య గుట్టను మరొక పర్యాటక కేంద్రంగా మార్చాలనే ఉద్దేశ్యంతో 2017లో రూ.1.5 కోట్ల నిధులతో హృదయ్ పథకంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. గుట్టపైకి వెళ్ళడానికి మెట్లు, కొండపైన భాగంలో ఉద్యానవనం, రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని కాలంలో మరింత అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

11న ఎస్ఎఫ్ఐ మహా దీక్షకు విద్యార్థులు తరలిరండి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-నర్సంపేట

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు యార ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానిఇ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వెలుగుచూసి రోజులు గడచినా సీఎం కేసీఆర్ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ పట్టణంలో నానఅవస్థలు పడుతూ ఉద్యోగ సాధన ధ్యేయంగా కష్టపడుతున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరై పోయాయన్నారు. పేపర్ లీకేజీ వల్ల 30 లక్షల మంది నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఈ వ్యవరంపై సిట్ విచారణ కాకుండా హైకోర్టుసిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన ప్రతి నిరుద్యోగి నెలకు రూ.20వేల ఆర్థిక సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. బాధ్యత పట్ల నిర్లక్ష్యం వహించిన బోర్డు సభ్యుల నుండి చైర్మన్ వరకు అందరినీ భర్తరఫ్ చేయాలన్నారు. పేపర్ లీకేజీ విచారణ పారదర్శకంగా చేపట్టాలని దీని వెనక ఎంతటి పెద్ద వ్యక్తులు ఉన్నాకఠినంగా శిక్షించాలన్నారు. మొత్తం టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు పరీక్షలపట్ల విశ్వాసం కలిగిలే సమూలమైన మార్పులు తీసుకురావాలన్నారు. అయోమయంలో ఉండి ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు భరోసా కల్పించేలా మంత్రులు మాట్లాడకపోవడం సిగ్గు చేటని విమర్శించారు.



ఈ సంఘటనపై ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి తెలంగాణ సమాజానికి బహిరంగంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన పేపర్ లీకేజీ పై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న ఇందిరాపార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాదీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మూడేళ్లుగా పెండింగ్‌లోఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. తెలంగాణలోని విద్యారంగ సమస్యలు నిరుద్యో అంశంపై ఈ నెల 4,5, 6 తేదీల్లో సిద్దిపేటలో రాష్ట్ర స్థాయి వర్క్ షాపు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, జిల్లా నాయకులు మానస, రాకేష్, ప్రశాంత్, వినోద్, తరుణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారి బరితెగింపు..గుడికి పొంచి ఉన్న ప్రమాదం..!

దేవాలయం ప్రహరి గోడ మట్టి తవ్వకాలు...అక్రమ విక్రయాలు



నవతెలంగాణ-నర్సంపేట

దేవాలయం ప్రహరి గోడ మట్టిని తవ్వకాలు చేసి అక్రమంగా విక్రయాలు చేస్తున్న వైనం వెలుగు చూసింది. మండలంలోని మాధన్నపేట పెద్ద చెరువు కట్టపై శ్రీరాజలింగేశ్వర దేవాలయం ప్రహరి గోడ రక్షణకు మట్టిని పోశారు. ఆలయ దాత దొడ్డ మోహన్‌రావు రూ.3 కోట్ల వ్యయంతో దేవాలయాన్ని నిర్మాణం చేశారు. కాంక్రీట్ ప్రహరి గోడ నిర్మాణం చేసి దాని రక్షణకు మట్టిని పోశారు. మహేశ్వరం గ్రామానికి చెందిన జేసీబీ యజమాని గుడి మట్టిని కూడా వొదలకుండా తవ్వకాలు చేసి ఇట్టి మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం కన్పించింది. ప్రహరి గోడ మట్టిని తవ్వడం వల్ల గుడికి ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా బహాటంగా తవ్వకాలు చేస్తుండగా ఆలయ కమిటీ బాధ్యులు ప్రేక్షక పాత్ర పోషించడంపై విమర్శలు వెలువడుతున్నాయి. ఇటివల పలు చెరువుల్లో అక్రమ తవ్వకాలు చేపట్టినా, చారిత్రక మాధన్నపేట పెద్ద చెరువు కట్ట మట్టిని తవ్వకాలు చేస్తున్న నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీరు ఇటివైపు కన్నెత్తి చూడకపోవడం చోద్యంగా మారింది. వెంటనే అక్రమ తవ్వకాలు చేసిన జేసీబీ యజమానులపై చర్యలు తీసుకొని చెరువుల పరిరక్షణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతి లేని ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల నిలిపివేత

నాలా, డీటీసీపీ, పంచాయతీ అనుమతి తీసుకోకుంటే చర్యలు : ఎంపీవో సునిల్ కుమార్

నవతెలంగాణ-నర్సంపేట

అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్‌ను ఎంపీవో సునిల్ కుమార్ సందర్శించారు. మంగళవారం మండంలోని రాములునాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట- వరంగల్ రోడ్డు పక్కన అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్‌హాల్ ప్రదేశాన్ని ఎంపీవో సునిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ కుమారి పరిశీలించారు.అనుమతి తీసుకోకుండా నిర్మాణాలను చేయడం నిబంధనలకు విరుద్ధమని వెంటనే నిలుపుదల చేయాలని భూ యజమాని డాక్టర్ రాజారామ్‌నుతో చెప్పారు. అనుమతి లేకుండా నిర్మాణాలను చేయవద్దని హెచ్చరించారు. పక్కనే ఎస్సారెస్పీ కాల్వ స్థలంలో 14 మీటర్‌ల వెడల్పులో దాదాపు 30 మీటర్‌ల పొడవునా స్వాధీన పర్చుకొని ఫంక్షన్ హాల్‌కు సంబంధించి నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించినట్లు ఎంపీవో చెప్పారు. వెంటనే ఇట్టి నిర్మాణాలను తొలగించి ఖాళీ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఎస్సారెస్పీ ఇంజనీరు అధికారులు తగు రికార్డుల ప్రకారం పరిశీలన చేసి ఆక్రమించి నిర్మాణాలు చేయడంపై నోటీసులు జారీచేయనున్నారు. భూయజమాని ముందస్తూ నాలా అనుమతి తీసుకున్న తర్వాత తగు డాక్యూమెంట్‌ల ప్రకారం ఫంక్షన్ హాల్‌కు అనుమతికి డీటీసీపీకి ఆన్‌లైన్ ధరఖాస్తు చేయాల్సి ఉందన్నారు. తదిపరి అధికారుల పరిశీలన తర్వాత నిర్మాణ ఏరియాకు సంబంధించి పూర్తి స్థాయిలో డాక్యూమెంట్‌లు, నిర్మాణ నక్షపత్రాలు సవ్యంగా ఉన్నట్లయితే చివరిగా గ్రామ పంచాయతీ తీర్మాణం మేరకు ఫంక్షన్ హాల్ అనుమతి జారీ చేస్తామన్నారు.ఇవేమీ ముందస్తూ తీసుకోకుండనే కట్టడాలను చేపట్టడడం నిబంధనలను ఉల్లంఘించమే అవుతుందని చెప్పారు. వెంటనే పనులను నిలుపుదల చేసి అనుమతికి ధరఖాస్తు చేయాలని ఆదేశించారు.



కాళోజీ కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచాలి : కుడా చైర్మన్ సుందర్‌రాజ్

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణ రావు పేరిట నిర్మిస్తున్న కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచాలని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. కుడా కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రోజున ప్రణాళిక విభాగం, ఇంజనీర్ల విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనుల పురోగతిపై ప్రతీ 15 రోజులకోసారి సమీక్ష నిర్వహిస్తామని అన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణ పనుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. కవులకు, కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాలకు నెలవయ్యే ఈ కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు. కళాక్షేత్రానికి వన్నెతెచ్చేలా అన్ని హంగులతో నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.



భద్రకాళీ మాఢ వీధుల నిర్మాణం ప్రతిష్టాత్మకం

జిల్లా ప్రజలకు కొంగుబంగారం అవుతున్న శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయ మాఢ వీధుల నిర్మాణం ప్రతిష్టాత్మకమైనదని, ఆ పనులను ప్రణాళికాబద్ధంగా, ఆగమశాస్త్ర ప్రకారం చేపట్టాలని కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధికారులకు సూచించారు. ఆలయ ప్రకారం, రాజగోపురం, మాఢ విధుల నిర్మాణాలకు సంబంధించిన అన్ని పనుల ప్రణాళికలను పూర్తి చేసి నిర్మాణ పనులు త్వరితగతిన మొదలయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, సెక్రటరీ మురళీధర్ రావు, డీఈ రఘునందన్ రావు, ఏఈలు సిద్ధార్థ్ నాయక్, భరత్, జలాల్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టు కిషోర్ కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-హన్మకొండ



ఇటీవల హన్మకొండ జిల్లా పరకాల పట్టణ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏబీపీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ ఇనగల కిషోర్‌ను మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పరామర్శించారు. హన్మకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కిషోర్ కుటుంబానికి పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్ట్ కిషోర్ కు సంబంధించిన వైద్య ఖర్చులతో పాటు సీఎంరిలీఫ్‌ఫండ్ నుంచి కూడా కిషోర్ కుటుంబాన్నీ అన్నివిధాల ఆర్థికంగా ఆదుకుంటామని వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు సీనియర్ జర్నలిస్టులు మస్కపురి సుధాకర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ప్రెస్ క్లబ్ వైస్‌ప్రెసిడెంట్ బోడిగే శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ ఈసీ మెంబర్ జనగాని ఆంజనేయులుగౌడ్, అంతడుపుల శ్రీనివాస్, రిపోర్టర్లు, కెమెరామెన్లు పరామర్శించారు.

శతచండీ యాగంలో ఎమ్మెల్యే నరేందర్ పూజలు

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలతోపాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలం దరికీ లక్ష్మీదేవి కటాక్షం కలగా లని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. మదర్స్ ట్రేడర్స్ అధినేత, కాసం వస్త్ర, వాణిజ్య సముదాయాల వ్యాపారవేత్త నమ:శివాయ కుటుంబ సమేతంగా సిఎస్ఆర్ గార్డెన్ పక్కన వారి స్వస్థలంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శతచండియాగంలో బాగంగా రెండవ రోజు నిర్వహించిన లక్ష్మీ అమ్మవారి పూజకు సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు యాగ నిర్వాహకులు, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పననవీన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసం వారి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో మూడు రోజులపాటు శత చండీయాగం ప్రజాక్షేమం, లోక కళ్యాణార్థం చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాసం కేదారినత్, పోల నటరాజు, లయన్ ఆడెపు రవీందర్ కాసం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



కూలీ పనులకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెం దిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులో గుడిసెలు నిర్మించుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తిపాక గ్రామంలో వ్యవసాయ పనులు లేక కూలీలు ఆటోలో రేగొండ మండలం పోచంపల్లికి మిర్చి తోట ఏరడానికి వెళ్తుండగా, పరకాల పట్టణ శివారులో చలివాగు బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో, అందులో ప్రయాణిస్తున్న కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. క్షతగాత్రులను ఎంజీఎం కు తరలించగా మొత్తంగా ముగ్గురు కూలీలు మరణించారని, మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. రేక్కాడితే కాని డొక్కాడని కూలీల పరిస్థితిపై ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు పనుల కోసం ప్రక్క మండలాలకు వెళ్లకుండా గ్రామంలోని ఉపాధి ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని కోరారు.

విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి : బీఎస్ఎస్

నవతెలంగాణ-శాయంపేట

పదవతరగతి ప్రశ్నా పత్రం లీకేజీ విషయంలో యావత్ విద్యార్థి లోకం భయాందోళనలకు గురవుతుందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేయాలని బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ విషయం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భయాందోళనకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో గ్రూపు 1 పేపర్ లీకేజీ కావడంతో నిరుద్యోగులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారని, వారు కన్నకలలు ఆవిరైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు సరిగా లేకపోవడంతో విద్య వ్యవస్థ మొత్తం సర్వనాశనం అవుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి నిర్లక్ష్యంతో ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేపర్ లీకేజీ కి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

అమృత సరోవర్ కుంటను సందర్శించిన ఎన్ఐఆర్డి బృందం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని మంగ్యతండా గ్రామ పంచాయతీలో మంగళవారం అమృత సరోవర్ కుంటను జాతీయ గ్రామీణ అభివద్ధి సంస్థ, డైరెక్టర్ జనరల్, ఐఏఎస్ నరేంద్ర కుమార్ బందం సందర్శించారు. పీఎం- మన్ కీ బాత్ లో ప్రస్తావించిన అమత్ సరోవర్ ట్యాంకును పరిశీలించి అక్కడి గ్రామస్తులతో డిజి ముచ్చటించారు. ఈ కుంటను అభివద్ధి చెందించడం వలన వారు ఏ రకంగా లబ్ధి పొందారు అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు స్పందిస్తూ ఈ కుంటను అభివద్ధి చెందించడం వలన భూగర్భ జలాల పెరగడం వల్ల సంవత్సరానికి ఒక పంట వేసేవాళ్ళమని, ఇప్పుడు రెండు పంటలు వేస్తున్నామని వారు చెప్పారు. గొర్రెలు, మేకలు, పశువులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా అయిందని చెప్పారు.అలాగే ఈ కుంట వల్ల తాము ఆర్థిక పరిపుష్టిని సాధించామని చెప్పారు. అవకాశం ఉంటే మరోకుంటని అభివృద్ధి చేసుకుందామని అనుకుంటున్నామని చెప్పారు. గ్రామస్తుల ప్రతిస్పందనని చూసిన డిజి, సర్పంచ్ నేతావత్ ఈర్యా నాయక్ ను, గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజి వెంట అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీవో సంపత్‌రావు, ఏపీడీ వసుమతి, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎన్ఐఆర్డీ సభ్యులు దీరజ, సోనాల్ మొబర్ రాయ్, సుధాకర్, ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, టి ఏ లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి


డీఆర్డీవో ఆకవరం శ్రీనివాస్‌కుమార్


నవతెలంగాణ-ఆత్మకూర్



మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతిఒక్క మహిళ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని చేసుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిఆర్డిఓ ఆత్మకూర్ పి హెచ్ సి కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య పరీక్షలకు వచ్చిన మహిళలతొ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆత్మకూర్ పిహెచ్‌సిలో ఉచిత పరీక్ష సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మండల వైద్యాధికారి స్పందన,ఏపీఎం లలితాదేవి, ఏపీవో రాజిరెడ్డి,సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఎలుకటి రజిత, పీహెచ్సీ సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.







సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో శాసన సభ్యులు తాటికొండ రాజయ్య సహకారంతో 55 లక్షల రూపాయల ఎంజీఎన్ఆర్ఈజీఈఎస్ నిధుల సౌజన్యంతో సీసీ రోడ్డు పనులను మంగళవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరిశీలించారు. వారితో పాటుగా స్థానిక సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ గోలి రాజీ రెడ్డి, దిశ కమిటీ సభ్యులు భాగ్య లక్ష్మీ, వంచ సుదర్శన్ రెడ్డి ఉన్నారు.

బోరు మంజూరు



నవతెలంగాణ-లింగాల గణపురం

కాలనీ వాసులకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మండల పరిషత్ నిధుల నుండి బోరు మంజూరు చేయడం జరిగిందని ఎంపీపీ చెట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వనపర్తి మాణిక్యపురం గ్రామాలలో బోర్ పాయింట్లను ఎంపీపీ జయశ్రీ ప్రారంభించారు. మూడు లక్షల రూపాయల బోర్ పాయింట్ల కేటాయించి వనపర్తిలోని ఎస్సీ కాలనీలో, పోచమ్మ దేవాలయం వద్ద మాణిక్యపురంలోని ఎస్సీ కాలనీలో, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర బూర్ పాయింట్లు రెండు లక్షల 40, 000తో బోరు అండ్ మోటార్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీధర్ శ్వేతా పూర్ణచందర్, ఎంపిటిసిలు రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూరు

ఫుట్‌పాత్ పక్కన రోజూ పని చేస్తూ ఎండలో బ్రతుకు వెళ్లదీసుకునే నిరు పేదలకు గొడుగుల పంపిణీ చేయడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న అన్నారు. నరహరి సుధాకర్ రెడ్డి సహకారంతో లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పట్టణంలో సర్వాయి పాపన్న విగ్రహం ముందు చెప్పులు కుట్టుకునే ఈనెపెల్లి ఎల్లమ్మకు, అన్నారం రోడ్‌లో పండ్లు అమ్ముకునే దాసరి పద్మ, లెదర్ బ్యాగ్‌లుకుట్టే రామగిరి లక్ష్మిలకు గొడుగులు పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు,చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. తొర్రూరు టీచర్స్ క్లబ్ నుండి ఉపాధ్యాయులు చదువుతో పాటు వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. టీచర్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, కోశాధికారి గోట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కొలుపుల శ్రీనివాస్, వినోద్ రెడ్డి, అనంత రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2003-05 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా మంగళవారం జరిగింది.వివిధ ప్రాంతాల్లో ఉంటున్న పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి సందడి చేశారు. స్నేహితులతో చేసిన అల్లరి, ఉపాధ్యాయులతో అనుబంధం, రెండేళ్ల కాలపు మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠాలు చెప్పిన గురువులను పూల మాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. చదివిన కళాశాలకు, పేద విద్యార్థులకు చేయూతనందించాలని తీర్మానించారు. ప్రతి ఏటా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకొని ఆపదలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆదుకోవాలని నిర్ణయించారు. సమ్మేళనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్, పూర్వ అధ్యాపకులు గిరిధర్, స్వామి లక్ష్మయ్య మంజుల, బిక్షపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తాం


వివోఏల సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామాల్లో మహిళా సంఘాలతో విధులు నిర్వహిస్తున్న వివోఏల సంఘం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఆ సంఘం సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించి ఏపీఎం వరదయ్యకు బ్యాంకు మేనేజర్ పర్వతనేని రాజేష్‌కు సమ్మె విరమించేంత వరకు బ్యాంకు లావాదేవీలు నడపకూడదని వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి మా సంఘం సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఇందుకోసం మేము ఆన్లైన్ ఆఫ్ లైన్‌లో పనులను బందు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 11వ తేదీన అన్ని మండల స్థాయి వివోఏలు టేబుల్ సమావేశాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. 14వ తేదీన వినతిపత్రాన్ని అందిస్తున్నామని అన్నారు. వివోఏలను సర్ఫ్ ఉద్యోగులుగా తక్షణమే గుర్తించాలని మాకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ 10 లక్షల సాధన బీమా సౌకర్యం కల్పించాలని, ఎస్‌హెచ్‌జి లైవ్ మీటింగ్లను తక్షణమే రద్దు పరచాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బీరు యాకయ్య, మండలఅధ్యక్షుడు గుగులోతు హనుమంతు నాయక్, కార్యదర్శి ఇందిరా, ఉపాధ్యక్షులు ఉపేందర్, నసీహత్ బేగం, అశోక్, సుజాత, విజ యలక్ష్మి, మంజుల, శ్వేత, గట్టు అశోక్, హైమావతి, రాధిక, రాము, గడ్డల అశోక్, సంగు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

సీపీఆర్‌పై 3 వేల ప్రదర్శనలిచ్చిన డాక్టర్ కల్నల్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్


కార్డియో పల్మనరీ రిసిపిటేషన్ (సీపీఆర్) గుండె పునఃనిర్వహణ పట్ల ఇటీవల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరముంది. ఆపద సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందడమే కాకుండా ప్రాణాలను నిలిపే అవకాశముంటుంది. సీపీఆర్ ప్రాముఖ్యతను గుర్తించిన ప్రభుత్వమే అధికారికంగా సీపీఆర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. కాని చాలా కాలం క్రితం నుండే జనగామకు చెందిన వైద్యులు, మిలట్రీలో కల్నల్ స్థాయిలో సేవలందించిన డాక్టర్ మాచర్ల బిక్షపతి సీపీఆర్ అవగాహన కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేస్తున్నారు. కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు, వాకర్లకు, వృద్దులకు ఎక్కడ నలుగురు గుమికూడినా ఆయన సీపీఆర్ ప్రదర్శన చేస్తారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగానే కాకుండా హైదరాబాద్‌లో, చేర్యా ల, మద్దూరు. పాలకుర్తి, భువనగిరి తదితర ప్రాంతాల్లో 3 వేలకు పైగా సీపీఆర్ ప్రదర్శనలిచ్చారు. సీపీఆర్ చేయడం వల్ల ఆగిపోయిన గుండె, ఊపిరితిత్తులు తిరిగి తమ విధులను నిర్వహిస్తాయని డాక్టర్ చెప్పారు.

హిందీ పరీక్షకు 99.90 శాతం హాజరు : డీఈవో

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన 10వ తరగతి పరీక్షలకు 99.90 శాతం విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాసినట్లు జిల్లా విద్యాధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. బాలురు ఇరువురు, 5గురు బాలికలు మొత్తం 7గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. కాగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సెయింట్ పాల్ హై స్కూల్‌లో, సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎ, బి పరీక్షా కేంద్రాలను, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఏకశిల హైస్కూల్లో, పెంబర్తిలోని పరీక్షా కేంద్రాలను, డిఇఓ రాము కొడకండ్ల, పాలకుర్తిలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, తాగు నీరు సౌకర్యం ఉండాలని, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. మాస్ కాపింగ్ జరుగకుండా చూడాలని, ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'కళ్యాణలక్ష్మీ' ఆడపడుచులకు గొప్ప వరం



నవతెలంగాణ-గార్ల

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ ఒక గొప్ప వరం అని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ అన్నారు. స్థానిక రైతు వేదికలో 61 మందికి కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు రాము అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందని పంటలకు సాగునీరు అందించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.మండలంలో పల్లె నిద్ర పాదయాత్ర ద్వారా దృష్టికి వచ్చిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సిసి రోడ్లు అన్ని గ్రామాలలో పూర్తి స్థాయిలో నిర్మించటానికి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామని చెప్పారు. రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు సీఎం కేసీఆర్ సహకారంతో త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. బుద్దారం గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు జీవో నెంబర్ 58,59 ద్వారా క్రమబద్ధీకరణ పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్‌లు నూనావత్ జ్యోతి,భూక్య భారతీ,రత్నావత్ శంకర్,జి.తారాబాయి,బి.లావణ్య కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్,ఎంపిడివో రవీందర్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ,డిప్యూటీ తహశీల్దారు జె.వీరన్న, బీఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్, ఎస్.నరసింహ,బి.లక్ష్మారెడ్డి,ఎస్.రాజు,రావూజీ ఉన్నారు.

మహిళలు బాగుంటేనే ఇంటికి ఆరోగ్యం

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళలు బాగుంటేనే ఇంటికి ఆరోగ్యమని,మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నతశ్రేణి ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈ పథకం నాలుగు వారాలుగా పకడ్బందీగా అమలవుతున్నదని అన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలను వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతవారం వచ్చిన మహిళలకు చేసిన పరీక్షలు వాటి నివేదికలను పరిశీలించి అధికారులకు తగిన సలహాలు సూచనలు అందించారు. అనంతరం కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఛాతీ, ఒబేసిటీ, రక్త, మూత్ర పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు, న్యూట్రిషన్ మొదలైన పరీక్షలను స్థానిక ఆసుపత్రిలో చేసి రోగనిర్ధారణ చేసి, నివారణ కోసం మందులు ఇవ్వడమేగాకుండా,అవసరమైతే, మెరుగైన వైద్య సేవలకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలల్లోని మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఈ పథకాన్ని వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్య మహిళా పథకంలో మెరుగైన పనితీరు కనబర్చిన వైద్య సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుగుణాకర్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓసుధీర్, వైద్యాధికారులు సంధ్యారాణి, ప్రసన్న కుమార్, సంధ్య, డీఆర్డీఓ రాం రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, ఏపీఎం కవిత, సీహెచ్ఓలు సాంబయ్య, వెంకటస్వామి స్టాఫ్ నర్సులు సునీత, రజిని, నిహారిక, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాల అమలుకు దశలవారీ పోరాటం



నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లో పొందపర్చిన 1/70, పేసా, అటవీ హక్కుల చట్టాలను అమలుచేయాలని ఆదివాసీ హక్కులపోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దశల వారీ పోరాటాలు నిర్వహిస్తామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు అధ్యక్షతన ఆసంఘం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల ప్రాంతంలో ఆదివాసీలహక్కులు, చట్టాలు అమలులో ఉండగా వలస వాదులు మాత్రం యథేచ్ఛగా ఆదివాసీల హక్కులు చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసీలను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల సమస్యలను పరిష్కారం చేయకుండా ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేస్తూ అక్రమంగా ఎస్టీ లుగా చలామణి అవుతున్న వర్గానికి పెద్దపీట వేసి ఆదివాసీలను అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురిచేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల భాద్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆదివాసీలను సంఘటితం చేసి ఆదివాసీల రాజ్యాంగ హక్కులను అమలు చేసే వరకు ప్రభుత్వాల పై తుడుం మోగించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బుర్క యాదగిరి, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సువర్ణపాక బాబీ, దొర పటేల్ల సంఘం అధ్యక్షులు బీరబోయిన సమ్మయ్యసిద్దబోయిన లక్ష్మి, నారాయణ, ఈక నరేష్, పెనుక సతీష్,సిద్దబోయిన జీవన్ మునేష్, బండ సమ్మయ్య,భూ పోరాట కమిటీ అధ్యక్షులు పొడుగు రామారావు బుర్క పవన్ తదితరులు పాల్గొన్నారు.


భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఎ స్టాలిన్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పదవ తరగతి పరీక్ష పేపర్లు నిన్న వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మొదటి రోజే లీక్ కావడం, అదే విధంగా నేడు వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ లీకేజీలు జరగడం, ప్రభుత్వ అసమర్ధ పరిపాలనకు నిదర్శనమని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఎ స్టాలిన్ మండి పడ్డారు. మంగళవారం నాడు ఎన్ఎ స్టాలిన్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన ఏడు నిమిషాలకే ప్రశ్న పత్రం లీకు కావడం అంటే అత్యంత సోచనీయమని అన్నారు. ఇప్పటికే చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకొని టీ.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 ఎగ్జామ్ రాస్తే పేపర్ల లీకేజీతో అనేకమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. కేజీ నుండి పీజీ వరకు నా స్వప్నం, నాకళా అని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ పేపర్ లీకేజీలపై ఎందుకు మౌనం వీడడం లేదని అన్నారు. ఎస్.ఎస్.సి బోర్డు నిర్లక్ష్యానికి నిలువుటద్దం పేపర్ లీకేజీ ఘటనని ఎద్దేవా చేశారు. వెంటనే పేపర్ లీకేజీ కు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను కేసీఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని అందులో భాగంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు.

రెండో విడత గొర్రెలను తక్షణమే పంపిణీ చేయాలి




నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గొల్ల కురుమల ఐక్య పోరాట కమిటీ సమావేశం ముదిగిరి కుమారస్వామి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గొల్ల కురుమల ఐక్య పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు మంద రవి హాజరై మాట్లాడుతూ గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ తక్షణమే చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కురుమల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా గొర్రెలను మేపుకోవడానికి ప్రతి గ్రామమునకు 10 ఎకరాల భూమి కేటాయించాలని, చెరువు కట్టల తుమ్మలు వేప చెట్లు చెరువు శికం తుమ్మలు వేప చెట్లు, ఎస్సారెస్పీ కాలువల పక్కన ఉండబడిన తుమ్మ వేప చెట్లు గొల్ల కురుమల హక్కు అని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని అన్నారు. వీటి సాధన కొరకు రాష్ట్రవ్యాప్తంగా దశలవారి పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన గౌండ్ల యాదగిరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబిసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న,వేల్పుల వెంకన్న, భాష బోయిన మల్లయ్య, బండి ఎంకన్న, గౌండ్ల మల్లేష్, బండి యాదగిరి, తుప్పతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి

సర్పంచ్ శీలం లింగన్న గౌడ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు. మంగళవారం వెంకటాపురం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగామారి చక్కని బోధన సాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగన్న గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొంత ఖర్చులతో జ్ఞాపకలోనూ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వాతి, ఏఎంసీ చైర్మన్ కవిత, వైస్ చైర్మన్ శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు హారిక, సుమలత, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీవో

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎంపీడీవో రవీందర్ రావు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గామ పంచాయతీ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామ ప్రజలు చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, ఎంపీటీసీ కందాల కృష్ణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, స్థానిక వార్డు సభ్యులు బండారు వెంకన్న, అరిగె విజేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ కంచ కట్టయ్య, ఫిల్డ్అసిస్టెంట్ మంచాల కుమార్, కొప్పర రాజు బోనగిరి దేవేందర్ గ్రామ ప్రజల సహకారంతో చలివేంద్ర ఏర్పాటు చేయడమైనది.



'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర ప్రజలలో కంటి చూపు సమస్యలు ఉన్న వారందరినీ ముందుస్తుగా గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రత్నావత్ శంకర్ అన్నారు.ప్రభుత్వం అధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంపు కార్యక్రమాన్ని మండలంలోని బాలాజీ తండాలో మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఎంతో మంది ప్రజలు ముందస్తుగా కంటి చూపు సమస్యలను సకాలంలో గుర్తించకపోవటంతో కంటి చూపు సమస్యలు తీవ్రమై ఆపరేషన్‌లు చేయించుకోవడం, కొన్ని సందర్భాలలో చూపు కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్, కంటి వెలుగు వైద్య అధికారులు తిరుపతి,రామకృష్ణ,డి ఈ వో కవితా, హెచ్ఈవో శ్రీ హరీ, ఏఎన్ఎంలు బి. మాధవి, జి.కవితా, పంచాయితీ కార్యదర్శి కిరణ్, ఆశాలు యం.రమణ, ఎస్.నాగరత్నం, డి.సుజాత,కనకవల్లి, సత్యవతి పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-తొర్రూరు

ఏప్రిల్ 9న తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో 48 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు తనకు ఆహ్వానం లభించిందని తొర్రూర్‌కు చెందిన ప్రముఖ కవి, బీఆర్ఎస్ నాయకులు నాళం శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో 48 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు శ్రీ శ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రోగ్రాం కన్వీనర్, జాతీయ అధికార ప్రతినిధి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు అలాగే ప్రోగ్రాం ఆర్గనైజర్, జాతీయ కన్వీనర్, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతిల నుండి కార్యక్రమంలో పాల్గొని ఈ బహత్తర సాహితీ కళా పండుగలో భాగస్వాములు కాగలరని ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు.

గిరిజనుల అభివృద్ధికై సీఎం కేసీఆర్ కృషి




నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఎస్టీ ఐక్య సంఘాల రాష్ట్ర నాయకులు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాజేష్ నాయక్ అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి తెలంగాణ ప్రభుత్వంలో గిరిజనులకు, ఆదివాసులకు పెద్దపీట వేస్తూ, లంబాడీ సమాజ ఉన్నతికి ఎంతో పాటుపడుతున్నరని, గిరిజన ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో నియోజక వర్గ కేంద్రంలో 2కోట్ల వ్యయంతో బంజారా భవన్ నిర్మాణానికి జీఓ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు.

గతంలో 6శాతంగా ఉన్న రిజర్వేషన్ 10శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మారుమూల తండాలకు కూడా రహదారులునిర్మాణం,ప్రతీ తండా కొత్త గ్రామ పంచాయతీలుగా చేసి, పక్కా భవనాలు కూడా నిర్మించడం వల్ల కేసీఆర్‌కు, నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత, దేవాదుల సృష్టి కర్త, డిప్యూటీ సీఎం కడియంకు రుణపడి ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఫతే పూర్ సర్పంచ్ బానోత్ రుప్లా నాయక్, బిక్కు నాయక్, భూక్య సంజీవ, వెంకటేశ్వర్లు, నర్సింహ, సక్రు నాయక్, లక్ష్మి ఠాగూర్, హన్మంతు, సోమన్న, శ్రీనివాస్, రాములు, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు కార్యక్రమం మహబూబాబాద్ టీఎస్ ఆర్టీసీ డిఎం విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితమైనదని, సుశిక్షితులైన డ్రైవర్లచే బస్సులు నడుపుతున్నామని, తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేస్తే అసౌకర్యంగా, ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఆర్టీసీ బస్సు ప్రజలందరి బస్సు అని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతి శ్రీనవాస్ మాట్లాడుతూ కోరుకొండ పల్లి గ్రామం మీదుగా కొత్తగా హైదరాబాదుకు ఒక బస్సు , వేములవాడకు గతంలో నడిపిన బస్సు పునరుద్దరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్వైజర్ అజీముద్దిన్, సేఫ్టీ వార్డెన్ నరసయ్య, మూల భూలోక రెడ్డి, పనికెర కొమురయ్య, గుండెల కొమురయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

పదవ తరగతి పరీక్ష పేపర్లు మూడో తారీకు వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మొదటి రోజే లీక్ కావడం, కేసీఆర్ అసమర్థ ప్రభుత్వ పరిపాలనకు నిదర్శనమని పీడీఎస్‌యూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తెలిపారు. మంగళవారం మానుకోట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవేందర్ మాట్లాడారు. పేపర్ లీకేజీ ఘటనపై దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎగ్జామ్ ప్రారంభమైన మూడు నిమిషాలకే ప్రశ్నపత్రం లీకు కావడం అంటే అత్యంత శోచనీయమన్నారు. ఇప్పటికే చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకొని ఎగ్జామ్ రాస్తే పేపర్ల లీకేజీతో అనేకమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, మరొకవైపు చదువుకుందాం అంటే పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. నిన్న తెలుగు పేపర్ లీకేజీ, నేడు హిందీ పేపర్ లీకేజీలు జరగడం పేద, మధ్యతరగతి విద్యార్థులకు తీరని అన్యాయమే అని మండిపడ్డారు.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో గ్రూప్2, గ్రూప్4, ఎంసెట్, ఇంకా అనేక రకాల పరీక్ష పేపర్ల నుండి నేడు టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీ వరకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రధాన దోషులను శిక్షించకుండా కాలయాపన చేసిందని, అందులో భాగంగానే పేపర్ లీకేజీ ఘటనలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని దుయ్యబట్టారు. పేపర్ లీకేజీ ఘటన పై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు భుక్య సతీష్, నాయకులు ప్రశాంత్, నవీన్, హరికృష్ణ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని


మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ సంజీవని లాగా అండగా నిలుస్తుందని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. మంగళవారం మహబూబాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 64 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 25లక్షల 7వేల 400 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సిఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు.అందరి సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరివి జెడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, పాల్గొన్నారు.

ఏపీఎంకి సమ్మె నోటీసు అందజేసిన ఐకేపీ వివోఏలు




నవతెలంగాణ-బయ్యారం

తమ సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఈ నెల 16 వరకు ఆన్లైన్, ఆఫ్లైన్ పనులు బంద్ చేయడంతో పాటు 17 నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు మండల ఐకెపి వివోఏలు మంగళవారం స్థానిక ఏపిఎంకు సమ్మె నోటీసు అందజేశారు. ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వివోఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, వివోఏలకు ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు వ్యక్తిగత ఖాతా ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలను సిసిలుగా, ఎపిఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని, వివోఏలకు సెర్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రతి వివోఏకి 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని, మరణించిన వివోఏ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వివోఏ లపై అధికారుల వేధింపులు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో వసంత, స్రవంతి, లక్ష్మి, ఉపేంద్ర, సరస్వతి, సుజాత, మంజుల, శ్రీదేవి, కుమారి, సునిత, పార్వతీ, లలిత, హేమలత, సతీష్, శ్రీను, కిషన్ పాల్గొన్నారు.

మహిళలు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నాబార్డ్ ఏజీఎం చంద్ర శేఖర్, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూరు

మహిళలు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్యాలు తీసుకోవాలని నాబార్డ్ ఏజీఎం ఎల్. చంద్రశేఖర్, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. సొసైటీ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ ఇండివిజువల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బ్యాంగిల్ డిజైన్లపై మహిళలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నాబార్డ్ ఏజీఎం,జడ్పి ఫ్లోర్ లీడర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టైలరింగ్, కుట్టు శిక్షణ, బ్యాంగిల్ డిజైన్ వంటి నైపుణ్యాలు నేర్చుకుంటే మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, యువకులు, నిరుద్యోగులకు నాబార్డ్ సంస్థ ద్వారా శిక్షణ అందించి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. మహిళలు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన కోళ్లు, గొర్రెలు, గేదెల పెంపకం, ద్వారా అభివృద్ధి చెందవచ్చని సూచించారు. 18 సంవత్సారాలపై నుంచి50 సంవత్సారాల వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు, మహిళలకు, గృహిణులకు స్వయం ఉపాధి ఆదాయ మార్గాలని వివరించారు. ఇంటి వద్దనే ఉండి ఖాళీ సమయాల్లో జ్యూట్ బ్యాగులు, మగ్గం వర్క్, కుట్టు శిక్షణ, సబ్బుల తయారీ తదితర వస్తువులను తయారీలో శిక్షణ తీసుకుని ఉపాధి పొందవచ్చునని వివరించారు.నాబార్డ్ అందించే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి స్వచ్ఛంద సంస్థ సీఈవో వెంకన్న, డిసిసిబి, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మహిళ మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి

గుండెపోటుతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బుదారపు పూలమ్మ (55) ఇటీవల నాలుగు రోజుల క్రితం వారి సోదరుడు మరణించడంతో మనో వేదనకు గురై ఆమెకు అకస్మాత్తుగా ఇంట్లోనే గుండెపోటుకు గురై విరోచనాలు, వాంతులు, కావడంతో గమనించిన కుటుంబీకులు, చుట్టూ ప్రక్కల వారు వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను పరిశీలించి చూస్తే అప్పటికే మరణించిందని తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలయేసు విద్యార్థులు

నవతెలంగాణ-దేవరుప్పుల

ఇంటర్నేషనల్‌యునైటెడ్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ సంస్థజాతీయ స్థాయిలో నిర్వహించిన టెస్టులో మండలంలోని బాలయేసు ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించారు. సాధించిన వారిలో ఏ.శ్రీనిధి, కే.సాత్విక,ఎన్.సిరిచందన అనే విద్యార్థులు ఉన్నారు. వీటితోపాటు మరో 41 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్లు పొందారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిమ్మీ, ఖాజా, రమాదేవి, మదన్మోహన్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
5
బుధవారం 5 ఏప్రిల్ 2023







పదో తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలైన ఆదర్శపాఠశాల, జెడ్పీహెచ్ఎస్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో తహశీల్దార్ కోమి అజ్మీరా, ఎస్సై దేవేందర్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఇన్చార్జిలకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాలకు ఎలాంటి అధికారులైనా సెల్‌ఫోన్ లను తీసుకురాకూడదని, మండల పరిధిలోని ప్రింటింగ్ ప్రెస్, జిరాక్స్ సెంటర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూసివేసి ఉండాలని తెలిపారు. ఎవరైనాఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బైండోవర్ ఉల్లంఘనలో నలుగురికి జైలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పర్వతగిరి మండలానికి చెందిన దోనికెన కిష్టమ్మ, నిమ్మ అనసూయ చీనూరి రజిత, ముంజాల పద్మ లను గతంలో గుడుంబా నేరానికి పాల్పడి తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. అయినప్పటికీ, ప్రవర్తన మార్చుకోకుండా మరల గుడుంబా అమ్మకం నేరానికి పాల్పడి, బైండోవర్ నియమాలను ఉల్లంఘించినం దున పర్వతగిరి తహసీల్దార్ కోమి అజ్మీరా ఆదేశాల మేరకు ఆ నలుగురిని ఖమ్మం సెంట్రల్ జైలు కు తరలించినట్లు ఎక్సైజ్ సి ఐ పవన్ మంగళవారం తెలిపారు. స్టేషన్ పరిధిలో బైండోవర్ అయినవారు నియమాలను ఉల్లంఘిస్తే రెండు లక్షల జరిమానా, జైలు శిక్ష తప్పవని ఎక్సయిజ్ సీ ఐ పవన్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఎర్రబెల్లి వరదన్నను కలిసిన మహిళా నేత



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర అట్లాంటిక్ అసోసియేషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావు ను మంగళవారం గారికి శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ వర్ధన్న పేట నియోజకవర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కూరాకుల భారతి లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కొరుగు సత్యనారాయణకు డాక్టరేట్



నవతెలంగాణ-నెక్కొండ


మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కోరుగు సత్యనారాయణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగు విభాగంలో వరంగల్ జిల్లా గ్రామ నామాలు సాహిత్య చారిత్రక పరిశీలన అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ షాగి కమలాకర శర్మ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేసి పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. ఇందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ డాక్టరేట్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు విభాగాదిపతి ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్స్ సూర్య ధనుంజయ, ఎస్.రఘు, ఎలే విజయలక్ష్మి, వారిజ రాణీ, పరిశోధక విద్యార్థులు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు మారుమూల నాగారం గ్రామం నుండి డాక్టరేట్ పొందిన కోరుగు సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నెక్కొండ మండలం నాగారం గ్రామ కోరుగు సోమయ్య కళమ్మ దంపతులకు జన్మించిన సత్యనారాయణ ప్రాథమిక విద్యాభ్యాసం నాగారం గ్రామ పాఠశాలలో, ఇంటర్ ప్రైవేట్ కళాశాల, డిగ్రీ మహబూబాబాద్ లోని గౌవర్నమెంట్ కళాశాలలో చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. పీజీ, బీఈడీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశారు. ప్రస్తుతం నెల్లికుదుర్ మండలం నర్సింహులగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోనే గొప్ప పేరున్న ఉస్మానియ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందటం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మిత్రులు సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.

యువకుడిపై ఫోక్స్ కేసు నమోదు : ఎస్ఐ

నవతెలంగాణ-ఆత్మకూర్

మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన దయ్యాల మహేష్ పై ఫోక్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు అయిన సంఘటన ఆత్మకూరు మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన దయ్యాల మహేష్ అనే యువకుడు మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లి తండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. యువకులు హద్దు మీరి మైనర్ బాలికలను, యువతులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు.

బీఆర్ఎస్ నాయకుల నుండి రక్షించండి



నవతెలంగాణ-హనుమకొండ

ఆపదలో మా ఇల్లు అమ్ముకుంటామంటే అమ్మకుండా తనకే తక్కువ ధరకు ఇవ్వాలని టీఆర్ఎస్ నాయకులు కుండేరాజు కొంతమంది నాయకులు తమను వేధిస్తున్నారని బాధితులు వెంకటేష్ ప్రభుత్వాన్ని పోలీసులను వేడుకుంటున్నారు. మంగళవారం వారు వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాది 40వ డివిజన్ కరీమాబాద్‌వాసులమని సీపీఎం ఇంటిస్థలాల పోరాటంలో 2007 లో డీకేనగర్లో ఇల్లు కట్టుకుని నివసిస్తున్నామని 2008లో మా తండ్రి చనిపోయాడని ఎనిమిది నెలల కిందట మా అమ్మ కూడా క్యాన్సర్ వ్యాధితో చనిపోయిందని హాస్పిటల్ ఖర్చులకోసం చాలా అప్పులు చేశామని మేము ముగ్గురం అన్నదమ్ములమని అప్పులు తీర్చడానికి ఇల్లు అమ్మాలని నిర్ణయించుకోగా స్థానిక టీఆర్ఎస్ కార్యకర్త కుండే రాజు మరి కొంతమందిని వెంట వేసుకొని వచ్చి తమకు తక్కువ ధరకు ఇల్లు అమ్మాలని లేకుంటే ఎవరికీ ఇవ్వడానికి వీలు లేదని బెదిరించారని వాపోయారు. వారి బెదిరింపులకు భయపడిన మా తమ్ముడు వెంకటేష్ ఉర్సు రంగ సముద్ర చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడగా పెట్రోలింగ్ పోలీసులు వచ్చి కాపాడరని ఈ విషయంపై పోలీస్ కమిషనర్ కూడా కంప్లైంట్ చేశామని ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధి అయిన కార్పొరేటర్ మరుపళ్ళ రవి అండతో గుండె రాజు మరి కొంత మందితో కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అభయాంజనేయ కాలనీలో కంటిపరీక్ష శిబిరం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హంటర్ రోడ్ లోని శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో కాలనీ కమిటి అధ్వర్యంలో మంగళవారం ఆకృతి అవెన్యూ అపార్ట్మెంట్ వారి సహకారంతో తెలంగాణ కంటి వెలుగు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం లో 130 మంది కాలనీ వాసులకు కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బొమ్మగాని రోహిత్ కుమార్, రీజనల్ కంటి దావకాన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కత్తి రమేష్, ఆరోగ్య సిబ్బంది కాలనీవాసులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్లద్దాలను మందులను అందజేశారు. ఈ కంటి పరీక్షా శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ తెలగాణ ప్రభుత్వం సంక్షేమంతోపాట ఆరోగ్య సమాజమును నెలకొల్పాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి కెసిఆర్ ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదలు పెట్టారన్నారు ఈ శిబిరాల ద్వారా అందరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాల పంపిణీ మందుల పంపిణీ అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు పేర్యారి శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి దేవేందర్ రావు కోశాధికారి ప్రకాష్ ఉపాధ్యక్షులు విభద్రయ్య, కత్తి రమేష్, తుమ్మ పిచ్చిరెడ్డి, కంజర్ల వసంతరావు, మురళీధర్ రావు, రాజేశ్వరరావు, కమిటీ అధ్యక్షులు తిరునగరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సంపత్‌రావు, యుగంధర్ రెడ్డి, పద్మజ, భవాని పూర్ణచందర్ పాల్గొన్నారు.

కమనీయంగా శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ స్టేషన్ రోడ్డులోని కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ఆకారపు వారి గుడిలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ట్రస్టీ ఆకారపు హరీష్ స్వాతి దంపతుల అధ్వర్యంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మంగళవారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు లంక శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో శివ కళ్యాణం కనులకు కమనీయంగా మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఈవో ఎన్.వెంకట్రాజం అన్ని వసతులు సమకూర్చారు. కళ్యాణ అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో బాలల పరిరక్షణకు కృషి



నవతెలంగాణ-కాజీపేట

సమన్వయంతో బాలలహక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ జీ.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాజీపేట రైల్వేస్టేషన్‌లో బాలల సంక్షేమ సమితి సీడబ్ల్యుసి బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే పోలీస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం చైల్ లైన్ కో ఆర్డినేటర్ రాగి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది, ముఖ్యఅతిథిగా ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అన్ని విభాగాల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కషి చేయాలని, ఆపదలో ఉన్న బాల బాలికలు ప్రధానంగా రైల్వే స్టేషన్ లోనే ఎక్కువమంది తలదాచుకుంటున్నారని వారిని ఆర్పీఎఫ్, జీఆర్పి పోలీసులు గుర్తించి చైల్డ్‌లైన్ 1098 వారికి అప్పగించి తదుపరి పునరావాసం కోసం పంపించడం అభినందనీయమన్నారు.

బాలలహక్కుల పరిరక్షణలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఒక భాగమని 20 ఏళ్ల క్రితమే నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్‌ఆఫ్‌చైల్డ్ రైట్స్ వారితో ఒప్పందం చేసుకున్నదన్నారు. ఆ నియమాల ప్రకారం తొలుత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ట్రాన్సిట్ సెంటర్ ఏర్పాటు చేసి రెస్క్యూ చేయబడిన పిల్లలను ఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో బ్రిడ్జ్ స్కూల్ ఏర్పాటు చేసి తదుపరి వారి వివరాలను కనుక్కొని తాత్కాలిక పునరావాసం నిమిత్తం అక్కడి డాన్ బోస్కో కేంద్రానికి పంపించడం జరిగిందని, తదనంతరం వారి వారి స్వగ్రామాలకు పంపించడం జరిగింద న్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు త్వరలో కాజీపేట రైల్వేస్టేషన్లో చైల్డ్ రెస్క్యూ రూమును ఏర్పాటు చేస్తామని తద్వారా రన్‌అవే, మిస్సింగ్, బెగ్గింగ్, రక్షణ సంరక్షణ అవసరమున్న పిల్లలకు మరింత సేవ నిచ్చేందుకు రెస్క్యూ రూం దోహదపడుతుందని అన్నారు.

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్‌రావు మాట్లాడుతూ రెస్క్యూ కాబడిన ప్రతి బాలిక,బాలుడు సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందుకు ప్రవేశపెట్టినట్లయితే వారికి పునరావాసం కల్పించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. చైల్డ్ ట్రాఫికింగ్ గురయ్యే పిల్లలను గుర్తించడానికి స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు త్వరలో కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం కొరకు మరొక సమన్వయ సమావేశం అనంతరం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామని, అనంతరం బాలల పరిరక్షణ కోసం తక్షణ పునరావాస చర్యల నిమిత్తం మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల రక్షా వెహికిల్ పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ డాక్టర్ పరికిసుధాకర్, సందసాని రాజేంద్రప్రసాద్, కజాంపురం దామోదర్, కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ బి.బాలరాజు, ఆర్పిఎఫ్, జీఆర్పి ఇన్‌స్పెక్టర్లు ఎం.సంజీవరావు, ఎం.రామ్మూర్తి, సిపిఎస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాగికృష్ణమూర్తి, సోషల్ వర్కర్ మెరుగు శ్రీనివాసులు, చైల్డ్ లైన్ టీమ్ మెంబెర్స్ ఎం శతి, బి.రవికృష్ణ, బి.జగన్, ఓయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఒద్దిరాజు చంద్ర ప్రకాష్, సిడబ్ల్యుసి డీఈవో కొమ్ము జయధర్ పోలీసులుపాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమానికి విశేష స్పందన : డీఎంహెచ్‌వో



నవతెలంగాణ-హన్మకొండ

మహిళల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి మంగళవారం 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి మహిళల నుండి మంచి స్పందన లభిస్తుందని మహిళలందరు ఈ సేవలను వినియోగించుకోవాలనిహనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా భద్రు నాయక్ తో కలిసి పట్టణ ఆరోగ్య కేంద్రం న్యూశాయంపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ క్లినిక్ ను సందర్శించి సేవలను పరిశీలించారు. గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పట్టణ పరిధిలో ఆరోగ్య సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది కలిసి అలాగే గ్రామీణ ప్రాంతంలో డీఆర్‌డీవో సహకారంతో మహిళలకు ముఖ్యంగా మహిళ గ్రూపుల సభ్యులకు ఆరోగ్య మహిళా ద్వారా లభిస్తున్న (8) సేవలపై అలాగే ఆరోగ్య పరీక్షల ఆవశ్యకతలను తెలియజేస్తూ ఆరోగ్య మహిళ క్లినిక్‌లకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు అలాగే ఆరోగ్య సమస్యలు పోషకార సంబంధిత అవగాహన కలిగిస్తున్నారని అలాగే 35 సంవత్సరాల పైబడిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మెప్మా పిడి భద్రు నాయక్ మాట్లాడుతూ గౌరవ జిల్లా కలెక్టర్‌ఆదేశాలకు అనుగుణంగా ఆర్పీలు, సీవోలు ప్రతి మంగళవారం శాయంపేట, పోచమ్మ కుంట అర్బన్ హెల్త్‌సెంటర్ లకు హనుమకొండ, కాజీ పేట ప్రాంత మహిళలందరినీ ఆరోగ్య పరీక్షల అవకాశాన్ని వినియోగించుకునేలాచూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యూశాయంపేట వైద్యాధికారి డాక్టర్ మౌనిక, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, డాక్టర్ క్రాంతి, మెప్మా ఏపిడి వెంకట్ రెడ్డి, అప్తలమిక్ అధికారి రవీందర్ రెడ్డి, సీవో సదానందం, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, సీవోలు పాల్గొన్నారు.

కాజీపేట అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం



కోచ్ ఫ్యాక్టరీ సహా రైల్వే పరిశ్రమలపై వివక్ష

విభజన హామీల అమలుకై 5న బహిరంగ సభ

ప్రజాపోరు యాత్ర కన్వీనర్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ కాజీపేట

కాజీపేట ప్రాంతం అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రజాపోరు యాత్ర కన్వీనర్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ ఆద్వర్యంలో గత నెల 25న బయ్యారంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర కాజీపేటకు చేరుకున్న సందర్భంగా మంగళవారం మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారతదేశానికి వారధిగా వున్న కాజీపేటను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాలుగా సిపిఐ పోరాడుతున్నదని, అన్ని రకాల అర్హతలు, అవకాశాలు కాజీపేటకు ఉన్నప్పటికీ పాలకుల వివక్షత వల్లనే కోచ్ ఫ్యాక్టరీ రావడం లేదన్నారు. కోచ్ ఫ్యాక్టరీ తో సహా రైల్వే డివిజన్‌గా తీర్చి దిద్దాలని, ఇతర రైల్వే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మొదటి నుండి పోరాడుతూనే ఉన్నామని, రాష్ట్ర విభజన సమయంలో పునర్విభజన చట్టం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ గడిచిన తొమ్మిది ఏండ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోకుండా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకే పరిశ్రమలను తరలించడం ఉమ్మడి వరంగల్ జిల్లాకు అన్యాయం చేయడం అన్నారు.

కేంద్రం నుండి నిధులను,పరిశ్రమలను తీసుకురాలేని జిల్లా బిజెపి నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ప్రజలను చైతన్యం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజాపోరు యాత్ర చేపట్టామని, యాత్ర ముగింపు సందర్భంగా నేడు బుధవారం హనుమకొండ లోని కుడా మైదానములో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. సభకు సిపిఐ పార్లమెంటు పక్ష నాయకులు బినోయ్ విశ్వం, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరు కానున్నారు.సభకు ప్రజలు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, నేదునూరి జ్యోతి,జన సేవాదల్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మాలోతు శంకర్, మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా, కోరపల్లి జ్యోతి,గోకల రాజయ్య, దేవయ్య,రత్నం, లావణ్య, స్వరూప, మేరి,కుమార్,అనిత, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి పర్వతాలు



నవతెలంగాణ-ఐనవోలు

కార్మిక, కర్షక, పేదల పట్ల నిరంకుషంగావ్యవహరిస్తున్న మోడి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో కార్మికులు, రైతులు, పేద ప్రజలందరూ ఏకమై గద్దే దించడం ఖాయమని తెలంగాణ రైతుసంఘం ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాలు, ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని రంగాల కార్మికులు ప్రజలు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను, కార్మికులను దెబ్బతీసే విధానాలను అవలంబిస్తుందని వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమైందని అన్నారు. మూడు నల్లచట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని కుబేరుల చేతిలో పెట్టిందన్నారు. ప్రభుత్వ సంస్థలైన సిసిఐ ,కో-ఆపరేటివ్ వ్యవస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు వారి హక్కులను కాపాడుకోవడానికి చలో ఢిల్లీ కి పిలుపునిచ్చునట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాన్ని ఆపాలన్నారు. అనేక హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగ విమర్శించారు.

ప్రభుత్వ రంగసంస్థలైన రైల్వే, వైమానిక, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి వంటి ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేసిందని, రైతులకు ఉపయోగించే ఎరువులు, పురుగుమందులు ఇతర వస్తువు లపై రేటు పెంచి విపరీతంగా దోపిడి చేస్తుందని అన్నారు. రైతులకు పనిముట్లు, ఎరువులు, పురుగుమందుల సబ్సిడీని పెంచాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు పెట్టుబడి పెట్టిన దానికంటే అదనంగా 50 శాతం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి చట్టభద్రత కల్పించి పేద మధ్యతరగతి రైతులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. తెలంగాణలో రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారని, రైతులు వ్యవసాయ కార్మికులు కూలీలు వారి సమస్యలపై గల్లీ నుండి ఢిల్లీ దాకా పోరాడి హక్కులను సాధించుకుంటామని అన్నారు.

ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి రైతులు,కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నామని మోడి ప్రభుత్వం గద్దెదిగే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు.మండలం నుండి చలో ఢిల్లీకి పోయినవారిలో తెలంగాణ రైతు సంఘం మడల అధ్యక్ష కార్యదర్శులు మడిగే నాగరాజు, మేకిరిమోహన్ రావు, మండల నాయకులు నరహరి ,బిక్షపతి, నాగరాజు, సాంబరాజు, బాబురావు, మహేందర్, ఉప్పలయ్య, నారాయణ రెడ్డి, లింగన్న, గట్టయ్య, అరుణ, కోమల తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-సంగెం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి అమెండ్ హెచ్ ఓ కాజీపేట వెంకటరమణ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లోహిత గ్రామంలో ఆరవ తేదీ గురువారం రోజున ఉదయం 9 గంటల నుండి మూడు గంటల వరకు హై స్కూల్ నందు జిల్లా న్యాయ సేవా సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దర్శించిన ఆయన వైద్య సిబ్బందికి లోహిత లో జరుగు మెగా వైద్య శిబిరం గురించి తగిన సూచనలు చేశారు.ఈ ఉచితమెగా వైద్య శిబిరంనందు అన్నిరకాల వ్యాధులకు సంబంధించిన ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తారన్నారు. అదేవిధంగా స్థానిక వైద్యాధి కారి డాక్టర్ పి అశోక్ ఆధ్వర్యంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమా లను సమీక్షించారు. మండలంలో వివిధ గ్రామాలలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమం గురించి వైద్యాధికారి డాక్టర్ పి అశోక్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సత్యరాజ్, అప్తాలమీక్ ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తాం

బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆయాగ్రామాల్లో పెండింగ్ లో ఉన్న ప్రతీ సమస్యను ఎమ్మెల్యే రమేష్ దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ తెలిపింది.మండలంలోని మంగ్య తండా, బూరుగు మల్ల, ముంజలకుంట తండా, కల్లెడ గ్రామాలలో మంగళవారం మండల సమన్వ య కమిటీ, ఆయా గ్రామాల ఇన్చార్జులు, గ్రామ సమన్వయ కమిటీ, అనుబంధ సంఘాలతో 100ఓట్ల బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహిం సమ స్యలపైన మాట్లాడారు. మంగ్యాతండా, బూరుగు మల్ల, ముంజాల కుంట తండా, కల్లెడ గ్రామాలలో పలు అభివృద్ధి పనులతో పాటు పెండింగులో ఉన్న సమస్యల పైన ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి గ్రామాల్ని మరింత అభివద్ధి జరిగేలా తమ వంతుగా కషి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అన్నారు. ప్రభుత్వంచేస్తున్న సంక్షేమ పథకాలను, స్వచ్ఛందంగా ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ తరగతుల నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్న గౌరవ ఎమ్మెల్యే పనితనాన్ని గడప గడపకి తీసుకువెళ్లాలన్నారు. ఎమ్మెల్యే రమేష్ చేస్తున్న అభివద్ధిని ప్రజల దష్టి కి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మండల సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు,పార్టీ అధ్యక్షులు, 100 ఓట్ల బాధ్యులు, అనుబంధ కమిటీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీకే నగర్‌లో క్రయవిక్రయాలు నిలిపివేయాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

చెరువు శిఖం భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారి క్రయవి క్రయాలు నిలిపివేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లిరవి ఆధ్వర్యంలో డీకే నగర్‌కాలనీవాసులు ఖిలా వరంగల్ తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమెరకు మంగళవారం తహసిల్దార్ ఫణి కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మరుపల్లి రవి మాట్లాడుతూ ఉర్సు చెరువుశిఖం భూమిలో 17 ఏళ్ల క్రితం డీకే నగర్ పేరుతో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని కానీ ఇటీవల కాలంలో కొంతమంది ఇళ్లను అమ్మడం కొనడం చేస్తున్నారని వారినినిరోధించాలని కోరారు. అదేవిధంగా కాలనీ లో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కుండే రాజు, నరసింహ, దాసరి రాజు, అమీర్, రవి, రాజు, రంజిత్, రమ, విజయ, లక్ష్మి, మహేశ్వరి, పద్మ పాల్గొన్నారు.

కన్నీరు మున్నీరైన రామచంద్రపురం



నవతెలంగాణ-సంగెం

గ్రామంలో తన సొంత ఖర్చులతో గ్రామస్తులకు'బలగం' సినిమా చూపించాలని సదుద్దేశ్యంతో సర్పంచ్ బొంపెల్లి జయశ్రీ దిలీప్ రా వు ఎల్ఈడి స్క్రీన్ పై సినిమా ప్రదర్శన చేపించారు.ఊళ్లో ఉన్న చిన్నపెద్ద, తాతఅవ్వ, అక్కతమ్ముడు,వదినమర్దండ్లు,పంచాయతీ పెట్టుకున్న అన్నదమ్ములు ఈ సినిమా చూసి క్లైమాక్స్ లో ఒకరి మీద ఒకరిపడి ఏడవడం అందరినీ కలిసి వేసింది.మానవవిలువలు,రక్త సంబంధాలు, ప్రేమాభిమానాలు,ఇవన్నీ కలగలిపితేనే జీవితం. మనిషి మనుగడకు గొప్ప సంతోషం, సంతప్తి అని తెలియజేసిన సినిమా అని అందరూ కొనియాడారు. గ్రామంలో ఈ సినిమా ప్రదర్శన చేసిన సర్పంచి దంపతులను అందరూ మెచ్చుకున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని లోహిత,తీగరాజుపల్లి గ్రామాలలో అజాదీ కా అమత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీల పై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ పాల్గొని స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు సేవలు వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం అయితేనే మహిళా సాధికారత సాధ్యమౌతుందని తెలిపారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు వెల్లడించవద్దని తెలిపారు.లీడ్ బ్యాంకు మేనేజర్(ఎల్‌డిఎం)రాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమయోజన లో 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న వ్యక్తులు రూ.446 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత భీమా రక్షణ పొందవచ్చు అని అన్నారు. ప్రధానమంత్రి సురక్షా భీమయోజనలో 18 నుండి 70 సంవత్సరాలు కల్గిన సభ్యులు వార్షిక ప్రీమియం రూ.20 తో రూ.2 లక్షల ప్రమాద భీమా రక్షణ పొందవచ్చని, సుకన్య సమద్ధి యోజనలో 10 సంవత్సరాల లోపు ఉన్న బాలిక పేరుతో బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరానికి కనిష్టంగా రూ.1000లు గరిష్టంగా రూ.1,50,000లు ప్రీమియం చెల్లించాలి అని తెలిపారు. ప్రధామంత్రి పసల్ భీమయోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డిపిఎం అనిత, యుబిఐ బ్యాంకు సంగెం బ్రాంచి మేనేజర్ అనీల్, ఎపిఎం దుంపేటి కిషన్, భాస్కర్, లోహిత సర్పంచ్ జ్యోతి, ఎంపిటిసి దుర్గారావు, తీగరాజుపల్లి సర్పంచ్ రమ గోపాల్, ఎంపిటిసి నర్సింహస్వామి, సీసీలు క్రిష్ణమూర్తి, స్వరూపరాణి, రాజయ్య, విఓఎలు ఉమాదేవి, విజయ్, కోమలత తదితరులు పాల్గొన్నారు.

వరికోల్ పండితులకు ఆంధ్రాలో సన్మానం

నవతెలంగాణ-నడికూడ

విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన శోభకత్ నామ సంవత్సర ఉగాది పురస్కారాలలో భాగంగా వరికోల్ గ్రామానికి చెందిన భట్టర్ శ్రీనివాసాచార్యులకు జ్యోతిష్య పురోహిత్ బిరుదులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జ్యోతిష్య వాస్తు శాస్త్రాలలో వారి పాండిత్యాన్ని గుర్తించి వారు చేసిన సేవలకు గాను ఈ బిరుదులతో సత్కరించామని తెలిపారు.


గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం


నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ రూములను 2023 - 2024 సంవత్సరానికి గాను వేలం వేయనున్నట్లు గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య తెలిపారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ నెల 6వ తేదీన గ్రామ పంచాయతీ ఆవరణలో మండల అధికారుల సమక్షంలో వేలంపాటను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంప్లెక్స్ రూములను విడివిడిగా వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ వేళములో పాల్గొనువారు పాటకు ముందు రూ. 50000 వేల రూపాలు డిపాజిట్ చేసి ఫారం ఖరీదు రూ.500 చెల్లించాలని స్పష్టం చేశారు. వేలం పాటలో పాల్గొనేవారు 500 రూపాయలు తగ్గకుండా పాటను పాలని వివరించారు. వేలంలో ఎవరి పాట ఎక్కువగా ఉండునో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అన్నారు.

స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంలో ఎక్కువ పాట పాడి రూము దక్కించుకోన వారు వెంటనే నాల్గవ వంతు రూపాయలు చెల్లించాలని, డిపాజిట్ చేసిన 50000 రూపాయలు గ్రామ పంచాయతీ వద్దనే ఉంటుందని పేర్కొన్నారు. వేలంలో రూములు దక్కించుకోనిన వారు విధిగా సబ్‌రిజిస్టర్ కార్యాలయములో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత రూము లోకి రావాలని తెలిపారు. ప్రతి నెల 5వ తారీఖున కిరాయి చెల్లించలని తెలిపారు. ఆశావహులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్ నాయక్, కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.







రైతులను ఆదుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని పలు గ్రామాల్లో నిన్న రాత్రి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షం రైతులను తీవ్రంగా నష్ట పరిచిందని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, అధికారులు స్పందించి వాటి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఉమ్మెంతల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలకు ఎకరానికి పదివేల రూపాయలు ఇస్తానని చెప్పినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం అందించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మండలంలో నష్టపోయిన రైతులను గుర్తించి అందించాలని కోరారు.

సినీ ఫక్కీలో చోరీ - బైక్ నుంచి 2 లక్షల మాయం

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

బైక్ నిలిపి షాప్‌లోకి వెళ్లి వస్తువులు కొని వచ్చేంత లోపు బైక్ నుంచి రెండు లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన డివిజన్ కేంద్రంలో మంగళవారం జరిగింది. చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన గొడుగు యాదగిరి తన అవసర నిమిత్తం స్థానిక బ్యాంకులో రెండు లక్షల రూపాయలు డ్రా చేసుకొని బైక్ ముందు కవర్లో పెట్టుకున్నాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా అవసరం నిమిత్తం ఓ ఫ్లై వుడ్ దుకాణం ముందు బైకు నిలిపాడు. ఇదే అదనుగా గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు, షాప్ ముందు నిలిపిన బైక్‌లో తిరిగి వచ్చి చూడగా డబ్బులు మాయమైనట్లు గమనించి, పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

వైకుంఠధామానికి దారి కల్పించాలి

నవతెలంగాణ-గార్ల

గోపాలపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన వైకుంఠధామానికి దారి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల నాయకులు గోస్ నగేష్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.ప్రతి గ్రామ పంచాయతీకి స్మశాన వాటిక ఉండాలనే సంకల్పంతో లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటికకు దారిలేక నిరుపయోగంగా ఉందన్నారు. గ్రామంలో ఎవరైనా మరణించిన క్రమంలో అంత్య క్రియలు పూర్తి చేయడానికి వైకుంఠధామానికి వెళ్లేందుకు సరైన దారి లేదని స్మశాన వాటిక చుట్టూ పంట పొలాలు ఉండటం చేత పొలాల మీదుగా తీసుకెళ్ళేందుకు రైతులు నిరాకరిస్తుండటంతో గత్యంతరం లేక రోడ్డు ప్రక్కనే శవాలను ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వైకుంఠ దామానికి వెళ్లే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

'కల్యాణలక్ష్మి' చెక్కులు అందజేత

పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో సిబిఎఫ్ గ్రాంట్ నుండి నాలుగు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న 108 బిల్డింగ్ (మండల ప్రజా పరిషత్ అదనపు సముదాయము)ను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తో కలసి మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో భాగంగా 23 మంది (బీసీ-17, ఎస్సీ-06) లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, సర్పంచ్ ధనసరి కోటమ్మ, ఎంపీటీసీలు తిరుమల శైలజ-ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, కొత్తపేట ఎంపిటిసి చెరుకుపల్లి ఉపేంద్ర-రవి, సర్పంచ్‌లు కిరణ్, ముడిగే వజ్జయ్య, తాటి వెంకన్న, గౌరారం ఎంపిటిసి వజ్జ భద్రయ్య, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, కొండ్రెడ్డి సోమి రెడ్డి, ఏనుగుల ఐలయ్య, బానోత్ లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న, తొట్టి కృష్ణ, తునికిపాటి నాగేందర్, భావ్ సింగ్, చెరుకుపల్లి నర్సయ్య, పర్శిక రాజు, వీరబాబు, శివాజీ, గుంట కాంతా రావు, దారవత్ కిషన్, బానోత్ మంత్రియ, ఎంపిడివో బివి చలపతిరావు, తహసీల్దార్ రమేష్, పిఆర్ ఎఇ రాజ శేఖర్, లబ్దిదారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సర్పంచ్ ఆర్థిక సహాయం





నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం శివరాత్రి కొమురయ్య(48), దేవర రాములమ్మ (89) వీరి ఇరువురు అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి కొమురయ్య ఇతనికి ఇద్దరు కుమార్తెలు రోజువారి కూలి చేసుకుంటూ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ కమలాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు 5,000 చొప్పున ఆర్థిక సహాయం చేశారు. అలాగే శివరాత్రి కొమురయ్య కుటుంబానికి 5,000 రూపాయలతో పాటు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మృతుల కుటుంబాలను ఆదుకుంటానని అన్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు కన్నబోయిన కుమార్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, గ్రామస్తులు నక్కల తిరుపతి, ఎర్రబోయిన రాజు, నక్కల భూమయ్య , సత్తయ్య తదితరులు ఉన్నారు.

రాంబాబు నాయక్‌కు శాలువాతో సన్మానం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలకేంద్రానికి మొట్టమొదటిసారిగా వచ్చిన గిరిజన మోర్చా జిల్లా అ ధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్‌ను శాలువాతో సన్మానించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిమ్ములను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అనంతరం నెల్లికుదురు మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జెల్లే రమేష్, బీజేవైఎం నాయకులు శంకర బోయిన సురేందర్, మండల అధ్యక్షులు గుగులోతు సుందర్, బాదావత్ సురేష్, సంద సతీష్, రామగిరి శశి, భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 5వ తేదీ నుండి పదవ తేదీ వరకు నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ సువాసిని దుర్గేష్ తెలిపారు. ఈనెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 6న మార్కెట్ యధావిధిగా జరుగును, 7న గుడ్ ఫ్రైడే, 8నవారాంతపు యార్డు బంద్, 9న ఆదివారం. రైతు సోదరులు నేటి నుంచి పదో తేదీ వరకు వ్యవసాయ ఉత్పత్తులను రైతులు మార్కెట్‌కు తీసుకురాకూడదని తెలియజేశారు.

అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు



జాతీయ మాల మహానాడు వ్యవస్థా పక అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి దర్గయ్య, మయ్య రాంబాబు, బాణాల సంజీవ, రజిని కుమార్, గార రామచంద్రు, రమేష్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ - నర్మెట్ట

అనుమానం స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. నర్మెట్ట ఎస్సై జానీ పాషా తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి రాగీరు జ్యోతి, భర్త శ్రీనివాస్ గ్రామం బచ్చన్నపేట అను ఆమె పోలీస్‌స్టేషన్‌కు ఆమె తల్లి రాయరపు రామలక్ష్మి (57) ఆదివారం రోజు ఆమె యొక్క కార్యక్రమాలు ముగించుకొని రాత్రి తన ఇంటిలో పడుకొంది. సోమవారం నాడు సుమారుగా మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు ఆమె ఒక చిన్న కొడుకు రాయరాపు భాస్కర్ అతడి అమ్మ బయటికి రావట్లేదు అని వెళ్లి చూడగా ఆమె చనిపోయి ఉన్నదని, ఆమె మెడలోని పుస్తెలతాడు కనపడుటలేదని, ఆమె మరణం పై అనుమానం ఉందని అని తనకు తన యొక్క తమ్ముడు రాయరు భాస్కర్ ఫోన్ చేసి తెలుపగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జానీ పాషా తెలిపిపారు.

ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రతిపాదించాలి

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజలకు ఉపయోగ కరమైన పనులను మాత్రమే ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్.రెడ్యా నాయక్ సమక్షంలో డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి పనులు పై సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగార్థమైన పనులను చేపట్టాలన్నారు. సిసి రోడ్లు డ్రైనేజీలు అవసరం అన్నారు. అలాగే విద్యుత్ త్రాగునీరు అవసరాలకు నిధులు ఖర్చు చేయవచ్చు అన్నారు.పట్టణ సుందరీకరణ పనులలో ఆలోచన చేయాలని ఆర్చులకు జంక్షన్‌లకు ఖర్చు పెట్టే విషయంలో అవసరం మేరకే ఖర్చు చేయాలన్నారు.ప్రజా మరుగుదొడ్ల సులబ్ కాంప్లెక్స్‌లు అవసరమన్నారు. ఇంటర్నల్ రోడ్స్ చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ కార్యాలయాలు కూడా అవసరమని, కౌన్సిల్ సమావేశాలకు హాలు నిర్మాణంతో సహా చేపట్టాలన్నారు. ట్రాక్టర్లు ట్యాంకర్లు అవసరం మేరకు కొనుగోలు చేయాలన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ ఇంజనీర్ రంజిత్, మిషన్ భగీరథ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి,విద్యుత్ శాఖ అధికారి నరేష్, మున్సిపల్ కమిషనర్లు రాజు, శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు వీరన్న సింధూర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జనగామ కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం ఎండమావేనా..?

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల తీరు మారడం లేదు. అసలే పదేళ్ళుగా అధికారానికి దూరమై కార్యకర్తలు, కింది స్థాయి నాయకులు నానా ఇబ్బందులు పడుతూ పార్టీ మనుగడ కోసం ముందుకు సాగుతుండగా నాయకుల వ్యవహారం అందుకు భిన్నంగా ఉంది. పార్టీ పరంగా పదవుల్లో ఉన్న వారు సైతం కార్యకర్తల అభిప్రాయానికి భిన్నంగా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. ఇప్పటికే మూడు ముక్కలైన నాయకులు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఒక్క తాటిపైకి వస్తారనే ఆశలో క్రింది స్థాయి శ్రేణులున్నాయి. ఇప్పటి వరకు మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, డిసిసిబి మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు మూడు వర్గాలుగా విడిపోయి పార్టీ కార్యక్రమాలను సైతం వేరు వేరుగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలనే డిసిసిబి మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి తరలివెళ్ళిన విషయం విధితమే. జనగామ కాంగ్రెస్ పార్టీలో వర్గాలంటూ ఏమీ లేవని వారం రోజుల క్రితం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ప్రజలను కలిసి పార్టీకి పునర్వైభవం తీసుకువస్తామని చెపారు. అన్నట్లుగానే హాత్ సే హాత్ పాద యాత్రల పేరుతో ఆయన తన అనుచరులతో నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పట్టణంలో కూడా హాత్ సే హాత్ యాత్రను నిర్వహించారు. ఒకరిద్దరు మినహా జంగా రాఘవరెడ్డి అనుచర వర్గమంతా కొమ్మూరి వెంట నడుస్తున్నారు.

కన్నెర్ర చేస్తున్న పొన్నాల వర్గం...

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య వర్గంగా పేరున్న కార్యకర్తలు, నాయకులు కొమ్మూరి నిర్వహించే హాత్ సే హాత్ యాత్రల పట్ల కన్నెర్ర చేస్తున్నారు. తమ నాయకుడు నిర్వహించిన చోటనే కమ్మూరి పాద యాత్ర ఏమిటని ప్రశిస్తున్నారు. రెండు రోజుల క్రితం కొమ్మూరి ఆధ్వర్యంలో జనగామ మండలంలోని గోపిరాజుపల్లి, పెద్దపహాడ్, ఓబుల్‌కేశ్వాపూర్, పెద్దరాంచర్ల, సిద్దెంకి గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించి ప్రజలను కలిసి కాంగ్రెస్ అధికారంలో రావల్సిన ఆవశ్యకతను వివరించారు. ఓబుల్ కేశ్వాపూర్ గ్రామానికి చెందిన బడికె ఇందిర ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్‌లో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఉన్నారు. ఆమె మొదటి నుండి పొన్నాల వర్గంలో కొనసాగుతున్నారు. ఆమె స్వంత గ్రామంలో నిర్వహించిన యాత్రలో కూడా ఇందిర కనిపించలేదు. వ్యక్తిగత అవసరాలున్నందున తాను గ్రామంలో లేనని ఆమె చెప్పారు. ఇదిలా ఉండగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాద యాత్ర నిర్వహించిన రోజున సాయంత్రం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కొమ్మూరి తీరును ఎండగట్టిన విషయం తెలిసిందే. ఇంతకు ముందే పొన్నాల లక్ష్మయ్య మండలంలో హాత్ సే హాత్ పాదయాత్రను నిర్వహించారని, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒంటెద్దు పోకడలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏది ఎలా ఉన్నా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఏకాభిప్రాయం అనే మాటకు కాలం చెల్లిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

మూడు ముక్కలైన రైస్ మిల్లర్ల అసోసియేషన్

సంఘాలతో పని లేదంటున్న జిల్లా యంత్రాంగం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ మూడు ముక్కలైంది. తాము ప్రత్యేకంగా అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని, గుర్తించాలంటూ జిల్లా యంత్రాంగానికి కూడా మౌఖికంగా విన్నవించుకున్నారు. ఇప్పటికే రెండు వర్గాలుగా ఉన్న అసోసియేషన్ రాజకీయాలతో అధికార యంత్రాంగానికి తలనొప్పులుండగా మరో సంఘాన్ని గుర్తించేందుకు అధికారులు కూడా ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. జనగామ జిల్లాలో 18 బాయిల్డ్, 37 రా రైస్ మిల్లులున్నాయి. 55 మిల్లుల యాజమాన్యాలు ఇప్పటికే రెండు అసోసియేషన్‌లు పని చేస్తున్నాయి. పెద్ది వెంకటనారాయణ గౌడ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా, స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన బెల్దె వెంకన్న జనగామ రూరల్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండు సంఘాలు పని చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లా అధ్యక్షులు అసోసియేషన్‌కు సంబంధించిన ఆదాయ, వ్యయాల వివరాలు జనరల్ బాడీ సమావేశంలో చెప్పడం లేదని ఆరోపిస్తూ 18 మంది బాయిల్డ్ రైస్ మిల్లుల యాజమానులు తిరుగుబాటు జెండాను ఎగురవేశారు. పజ్జూరి జయహరి అధ్యక్షులుగా, కానుగంటి ముత్తయ్య వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, మాశెట్టి అశోక్ సెక్రటరీగా ఎన్నుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్యను కలిసి ఈ విషయమై మౌఖికంగా తెలియజేసినట్లు అనధికారికంగా తెలిసింది. కాగా ఈ విషయమై కొంత మంది మిల్లర్లను సంప్రదించగా నిజమేనని ఒకరిద్దరు చెబుతుండగా మరికొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

నిజమే : ముత్తయ్య



18 మంది బాయిల్డ్ రైస్ మిల్లుల యాజమానులు ప్రత్యేక అసోసియేషన్‌గా ఏర్పాటైంది నిజమేనని, పజ్జూరి జయహరి అధ్యక్షులుకాగా, తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌ను అని కానుగంటి ముత్తయ్య చెప్పారు. ప్రస్తుతమున్న అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నికైనప్పటి నుండి ఆదాయ, వ్యయాలకు సంబంధించిన వివరాలను వెల్లడించడం లేదన్నారు. ప్రస్తుతమున్న జిల్లా, రూరల్ అసోసియేషన్‌లు కూడా కలిసిపోతాయని చెప్పారు.

తెరిచిన పుస్తకమే : పెద్ది వెంకటనారాయణ గౌడ్



జనగామ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ వ్యవహారమంతా అందరికి తెలిసిందేనని, తెరిచిన పుస్తకమేనని అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. తాను అధ్యక్షులుగా ఎన్నికైనప్పటి నుండి ఒకవర్గం మిల్లర్లు అసోసియేషన్‌కు సహకరించకుండా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తాను 10 రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నానని,ఒకటి,రెండు రోజుల్లో అసోసియేషన్ వ్యవహారాన్ని చక్కదిద్దుతానని, ఇదంతా టీ కప్పులో తుఫాన్‌లా సద్దుమణుగుతుందని వివరించారు.

మా అసోసియేషన్ ఉంటుంది : రూరల్ అధ్యక్షుల బెల్దె వెంకన్న

జనగామ మిల్లర్ల అసోసియేషన్ (రూరల్) సంఘం ప్రత్యేకంగా మనుగడ సాగిస్తుందని ఆ సంఘం రూరల్ అధ్యక్షుల బెల్దె వెంకన్న వివరించారు. జనగామ పట్టణ మిల్లర్ల రాజకీయాలతో రూరల్ మిల్లర్లకు అవసరం లేదన్నారు.

మిల్లర్ల అసోసియేషన్‌లతో మాకు అవసరం లేదు :

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి



తాము వడ్లను కొనుగోలు చేసి మిల్లర్లకు ఇస్తామని, వారు వాటిని బియ్యంగా మార్చి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుందని, అసోసియేషన్‌లతో, మిల్లర్ల సంఘాలతో తమకు ఎలాంటి సంబంధం ఉండదని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి అన్నారు. ఎక్కువ సంఘాలుంటే పరిపాలనపరంగా ఇబ్బందులుంటాయని చెప్పారు. బాయిల్డ్ మిల్లర్లు ప్రత్యేకంగా ఓ సంఘంగా ఏర్పడినట్లు ఇటీవలనే కలెక్టర్‌ను కలిసి చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వానికి సకాలంలో బియ్యాన్ని అందించారా..? లేదా..? అన్నదే తమకు ప్రాథమికంగా ప్రాధాన్యమైందన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ భారత్ పాటించాలి

జాతీయ స్థాయిలో మరిపెడకు గుర్తింపు రావాలి - ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛభారత్ పూర్తిగా అమలు చేయాలని, జాతీయ స్థాయిలో మరిపెడ మండలాన్ని ఉత్తమ మండలంగా నిలిచేలా పని చేయాలని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ అన్నారు. సోమవారం వారు మండలంలోని గిరిపురం రైతు వేదికలో స్వచ్ఛభారత్ మిషన్ రెండో దశలపై జిల్లా డీఆర్డీఏ అధికారుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగనున్న శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండలంలోని గ్రామలలో ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రతి గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించి వాటిని వినియోగించేలా అవగాహన కల్పించాలని, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని తడి, పొడి చెత్తను వేరు చేసి, రోజువారీగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని, గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. ఇందులో భాగంగా మొదటి రోజు మంగళవారం స్వచ్ఛభారత్ మిషన్ రెండవ దశలో చేయవలసిన వివిధ రకాల కార్యక్రమాలు ఓడిఎఫ్ సుస్థిరత తడి చెత్త పొడి చెత్త నిర్వహణ వ్యర్థనీరు ప్లాస్టింగ్ వ్యర్థాల నిర్వహణ మెలకువలా గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్, స్వచ్ఛభారత్ మిషిన్ కన్సల్టెంట్ శ్రవణ్, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ రవి కుమార్, వివరించారు. గ్రామపంచాయతీలో చెయ్యవలసిన శానిటేషన్ ప్లాన్ గురించి ఎంపీడీవో ధన్ సింగ్ వివరించారు. రెండవ రోజు గ్రామ సందర్శన గ్రామ శానిటేషన్ ప్లాన్, ఇంకుడు గుంత, మరుగుదొడ్డి గురించి టెక్నికల్ ట్రైనింగ్ పై శిక్షణ ఇవ్వనున్నారు. మూడవరోజు గ్రామపంచాయతీ శానిటేషన్ ప్లాన్ తయారుచేసి మండలంలో సమర్పించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలోఇన్చార్జి డీపీవో, ఎంపీడీవో ధన్సింగ్, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, ఏపీవో మంగమ్మ, డోర్నకల్ ఎంపివో మునవర్ బేగ్, రామకృష్ణ, ప్రోగ్రాం పర్యవేక్షకులు ఆదాం, ఏపీవో మంగమ్మ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాల చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర



ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ అధిక పోషకాలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్, డ్రై ఫ్రూట్స్ తో కూడిన ఆహార పదార్థాల తయారీ, వాటి ప్రాముఖ్యత, మార్కెటింగ్ పై నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ సీఈఓ తాళ్లూరి లత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చిట్యాల, వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర గ్రామాల్లో సైంటిస్ట్ గుగులోత్ స్వరూప ఆధ్వర్యంలో మిల్లెట్, డ్రై ఫ్రూట్స్ తో అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను ఏవిధంగా తయారు చేయాలో వివరించారు. ప్రతి సెంటర్ నుండి 30 మంది మహిళలకు 15 రోజుల్లోగా పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేయడంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు లక్ష్యం స్వచ్ఛంద సంస్థ వారు అందిస్తున్న ఉపాధి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఈఓ లత మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహార పదార్థాల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలపై మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాల్లో ప్రొటీన్స్ అధికంగా ఉంటాయని, జీర్ణశక్తిని పెంచడంతో పాటు గుండె సంబంధిత వ్యాధులు కూడా దరి చేరవని వివరించారు. ప్రజలు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం చిరుధాన్యాలను తీసుకోవాలని కోరారు. మిల్లెట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని, వీటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ తళ్లూరి శంకర్, సీసీ సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.



ప్రజలే నా గుండె చప్పుడు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆరంభ శూరత్వం కాదు ముందుంది ముసళ్ల పండగని ఇగ ఆర్నెల్లు ఉందని, ఎంత దూరమైనా పరుగెత్తుతానని, ఇంతటి స్థాయినందించిన ఈ నియోజక వర్గ ప్రజలే నాగుండె చప్పుడని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో సముద్రాల క్లస్టర్ పరిధిలో గ్రామాల పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీ ఆత్మీయ సమ్మేళనం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా నియోజక వర్గ సమన్వయ కర్త, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో మరోమారు గులాబీ జెండా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు మరింత బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నవని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తున్న ఏకైక ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ఏ పథకమైనా అందని ఇల్లు లేదని నినాదంతో 60లక్షల మంది సభ్యత్వం కలిగిన కుటుంబంగా ఆత్మీయంగా మాట్లాడుకునే సమ్మేళనం అని అన్నారు. సుదీర్ఘ కడియం శ్రీహరిని మూడు రోజుల ముందే ఆహ్వానించడం జరిగిందని, నల్గొండ సమావేశాల సందర్భంగా సమయం వీలులేక రాలేదని అన్నారు. అవసరాన్ని బట్టి, వారిసేవలు తప్పక వాడుకుంటామని అన్నారు. రాష్ట్రంలో అడగకున్నా పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి, ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తున్నారని, దేశానికి ఐకాన్ నిలిచిందన్నారు. కేసీఆర్ ప్రధాని, కేటీఆర్ సీఎం కావాలని, నియోజక వర్గ ప్రజల్ని ప్రాణంలో చివరి ఊపిరి వరకూ కాపాడుకుంటానని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ అండదండలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, నియోజక వర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, ఎంపిటిసి వెంకటస్వామి, గుర్రం రాజు, దయాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, బీఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం, మోటం ప్రభాకర్, యూత్ నాయకులు ప్రసాద్, మల్లేష్, అశోక్, రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాజీపేట

బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్‌లో పార్టీ నాయకులు మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సామాన్య ప్రజల బాగోగులు చూసుకోవటం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా యువత కొరకు ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ నియామకాలు కోచింగ్ నిర్వహిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ నర్మెట బిక్షపతి గాండ్ల, ఉపాధ్యక్షుడు భరీగల కృష్ణ మూర్తి, కొలిపాక కుమార్ బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు కుమార్ రాజ్, మడికొండ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తూర్పాటి అబ్బ సాయిలు, గోపన బోయిన రాజు,సీనియర్ నాయకులు దేవేందర్, వల్లెపు రవి, ఆరూరి తిరుపతి, రమేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మంగళవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని తన స్వగ్రామం ఉప్పుగల్లులోని తన మాతృమూర్తిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాసేపు తల్లితో ఆప్యాయంగా మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



కేసీఆర్ కూడా ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు లేఖ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన 55వ పుట్టిన రోజును పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్‌తో పాటు ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు పలువురు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు విశ్వక్‌సేనా సేవా సమితి కళ్యాణ మండపంలో హనుమాన్ భక్తులకు భిక్ష ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సోషల్ మీడియా ఇంచార్జి ఆరూరి విశాల్, కార్పొరేటర్ సిరంగి సునీల్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, సీతంపేట ఎంపీటీసీ బండారి రజిత చేరాలు, ఉప సర్పంచ్ తోకల భగవాన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, మండల ప్రధానకార్యదర్శి చిర్ర తిరుపతి, సర్వు హేమంత్, వల్లాల శ్రీకాంత్, ఆకుతోట ప్రభాకర్, చంటి, నల్ల కిరణ్, ఇమ్మడి రాజేందర్, కందుకూరి సాయిచందు, పులెంట్ల శ్రీదర్, తోట నాగరాజు, నంది శ్రీనివాస్, చిర్ర రాజేష్, చిర్ర రాజేందర్, చకిలం చంద్ర శేఖర్, మూల దేవేందర్, వడ్లకొండ రమేష్, సతీష్ చారి, స్వప్న సుజాత, తదితరులున్నారు.

కాశిబుగ్గ : వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలను మంగళవారం 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ఆధ్వర్యంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరురి రమేష్ కోట్లాది రూపాయల నిధులతో విలీన గ్రామాలను నగరంతో సమానంగా అభివద్ధి చేస్తున్నాడని అన్నారు. అనంతరం సుందరయ్య నగర్ కాలనిలో గంద్రతి భాస్కర్, జంగం రాజు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు గంద్రతి భాస్కర్ డివిజన్ మహిళ అధ్యక్ష, కార్యదర్శులు మాధవి, విజయ వివిధ శాఖల అధ్యక్షులు పసులాది మల్లయ్య ఈర్ల రాజేందర్, జంగం రాజు, తాడేం బాబు, భూక్య శంకర్ సీనియర్ నాయకులు పస్తం యాదగిరి, పత్రీ సుభాష్, కొంగర సుదర్శన్, పత్రి రాజ పోశాలు, గంధం గోవింద్, పిట్ట నగేష్, గంద్రతి నవీన్, అంకేశ్వర సతీష్, పుట్ట రాజేందర్, సుధాకర్, కరుణాకర్, కొత్తపల్లి అనిల్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

7
జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 05 ఏప్రిల్ 2023

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యస క్రిష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 5న ఉదయం 10-30 గంటలకు కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించు బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

వాహన తనిఖీలు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

మావోయిస్టుల అలజడి నేపథ్యంలో కన్నాయిగూడెం యస్ ఐ సురేష్ మండలంలో గుర్రేవుల ప్రధాన రహదారిపై విస్తతంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాల రిజిస్ట్రేషన్ కార్డ్స్, ఆధార్ కార్డులను క్షున్నంగా పరిశీలించారు. అనుమానస్పద కొత్త వ్యక్తులను విచారించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటి పెల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడి-1 కేంద్రంలో బాలింతలకు గర్భిణులకు పిల్లలకు అంగన్వాడి కేంద్రం టీచర్ దామరకుంట విజయ చిరుధాన్యాలు, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కవిత, ఏ ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

అధ్యయన తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు మీస రాజ మల్లయ్య, సేవా నాయక్ లు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన హన్మకొండలోని ఎర్రగట్టు గుట్ట, మిత్ర కన్వెన్షన్ హాల్లో ఉదయం 10:00 గంటల నుండి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అధ్యయన తరగతులు నిర్వహించనున్నారన్నారు. ఈ అధ్యయన తరగతులకు ప్రొఫెసర్లు హాజరై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై అధ్యయన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-వాజేడు

విదేశాల్లో పని చేయుటకు (జాబ్)కొరకు పాస్ పోర్ట్ కలిగి వుండి డిగ్రీ డిప్లొమా, ఐటిఐ, ఇంటర్ పాస్ అయ్యి అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు అంతరాష్ట్ర మహోత్సవం లో పాల్గొని క్యూ అర్ ద్వారా స్కాన్ చేయడం ద్వారా అప్లై చేసుకోగలరని ఐటిఐ వాజేడు ప్రిన్సిపాల్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ స్థలంలో నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్న వారికి 59 జీవో ప్రకారం మీసేవ నందు దరఖాస్తులు చేసుకోవాలని తాసిల్దార్ శంకర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రతి లబ్ధిదారులు ఈనెల16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనిప్రజలను కోరారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి తండ్రి కట్ల సమ్మిరెడ్డి ఇటీవల మతిచెందగా మంగళవారం మండల వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను కలిసి మతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. వీరి వెంట రేగొండ ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి పోచంపల్లి ఎంపిటిసి కేసిరెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి గుణపాఠం చెప్పాలి

ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీకి రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పాలని ఎంఎస్‌పి కోఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశానికి టౌన్ కన్వీనర్ దొర్నాల రాజేందర్ అధ్యక్షత వహించగా శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా కొన్ని రోజులుగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అనేక రకాల్లో పోరాటం చేయడం జరుగుతుందన్నారు. అయినా కూడా ఎస్సీలు, ఎస్సీ ఉపకులాల పట్ల నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. మాదిగ ఉపకులాలను నయవంచనకు గురి చేస్తుందని ఇప్పటికైనా బిజెపి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే గద్దె దించే వరకు అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే క్రమంలో ఈనెల 7న తిరుపతిలో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కావున జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని అన్ని మండలాల మాదిగలు మాదిగ ఉపకులాలు తిరుపతిలో జరగబోయే మహాసభలకు అనేకులు విచ్చేసి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి



గాజుల బిక్షపతి, ఎంఎస్పి మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మంద తిరుపతి, ఎం.ఎస్.పి మండల సీనియర్ నాయకులు వనపాకల కుమార్, 15 వార్డు అధ్యక్షులు వైనాల శోభన్ బాబు, సీనియర్ నాయకులు కల్లెపల్లి తిరుపతి, ఒంటేరు రాజయ్య, పెరుక బాబు, దొర్నాల భార్గవ్, శిలపాక సుమన్, రేణిగుంట్ల శ్రావణ్ బోడికల సమ్మయ్య, ఒంటేరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం నిలకడగానే ఉంది అధైర్యపడొద్దు

జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు

ఆరోగ్యం నిలకడగా ఉందని కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన పడొద్దని దేవుడు దయతో మీ అందరి ఆశీర్వాదంతో ఆరోగ్యంగా ఉన్నానని ములుగు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ కుసుమ జగదీష్ మంగళవారం తెలిపారు.గత కొద్దిరోజుల క్రితం గుండెపోటు రావడంతో అజారా హాస్పిటల్ హనుమకొండ నందు జడ్పీ చైర్మన్ చికిత్సలు పొందారు. అజారా హాస్పిటల్ డాక్టర్ల యొక్క సూచనల మేరకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వారు చేరగా వైద్యం జరుగుతుంది. వైద్యుల పర్యవేక్షణలో అన్ని టెస్టులో నార్మల్ రిపోర్ట్ వచ్చాయని తెలిపారు. కార్డియలజీ,న్యూరాలజీ టెస్ట్ చేయగా నార్మల్ రిపోర్ట్ వచ్చి



ఆరోగ్యంగా ఉన్నాను అని తెలిపారు. గుండెకు సంబంధించిన మరికొన్ని రిపోర్టులు రవాల్సివుంది అన్నారు. డాక్టర్ యొక్క సూచనల మేరకు 15 రోజుల పాటు బెడ్ రెస్ట్ తీసుకోవాలని తదనంతరం ములుగు జిల్లా పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉంటాను ఎవరు ఆందోళన పడొద్దు అని జగదీష్ కోరారు.



మిత్రుల ఆర్థిక సాయం

నవతెలంగాణ- చిట్యాల

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గుర్రపు గట్టయ్య గత నెల 13వ తాడిచెట్టు ఎక్కుతూ జారి పడిపోగా వెన్నుపూస బొక్క విరిగిపోయినది. వైద్య నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తర లించారు. వైద్యం చేయించుకొని ఇటీవల ఇంటికి వచ్చి న గుర్రపు గట్టయ్య కుటుంబానికి తోటి మిత్రులు 20 01 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబానికి చేయూతనివ్వడానికి సుమారు 40 మందికి పైగా 51వెయ్యి 500 రూపాయల నగదును మిత్రులందరు కలసి మొత్తాన్ని మంగళ వారం గీత కార్మికుడు గట్టయ్యకు అందజేశారు . కష్ట కాలంలో మేమున్నామంటూ మనోధైర్యాన్ని వారి కు టుంబ సభ్యులకు తెలిపారు. ఆకుల సతీష్, గంగాధర్ రాజు, బొళ్ల రాజేందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, తుమ్మల రమేష్, గంపల మధుకర్, లటికే రాజు, గోనె రాజు, దెబ్బెట రాజు, చింతల కిష్టయ్య, బోయిని తిరుపతి, బుర్ర రాజు, బుట్టి కుమార్,సకినాల ప్రభాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సర్వాయిపేటలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా పలమల మండలం సర్వాయిపేట గ్రామంలో స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ఎస్సై అరుణ్‌కుమార్ మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహిం చడం జరిగింది.



గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమం లో గ్రామస్తుని ఇంటి వద్ద గుడుంబా తయారు చేయడాన్ని గుర్తించారు. సుమారు 200 లీటర్ల బెల్లం పానకాన్నీ అక్కడే ధ్వంసం చేయడం జరిగింది. 5 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు. గ్రామ స్తులతో మాట్లాడుతూ,,, గుడుంబా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అసాంఘిక చర్యలకు ఎవరు పాల్పడినా కేసు నమోదు చేయడం జరు గుతుందని అన్నారు. మావోయిస్టులకు సహాయం చేసినా, ఆశ్రయం కల్పించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జూదం, గుడుంబా, మత్తు పదార్థాల అలవాట్లు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రుడి మాతృమూర్తి మృతి

అంతిమయాత్రలో జెడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఖ్యాతం రాజ్యలక్ష్మి మృతి చెందగా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సాగర్ మంగళవారం తోటి మిత్రుడు వెంకటర మణ తల్లి రాజ్యలక్ష్మి మృతి చెందడంతో జడ్పిటిసితోపాటు బాల్య మిత్రులు అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. వారి వెంట పదవ తరగతి మిత్ర బృందం సీఐ స్వామి కే.నరేంద్ర చారి రఘునందన్ ,గుర్రపు తిరుపతి గుర్రం చందు ముత్యాల సాంబయ్య బుర్ర తిరుపతి డి.శ్యామ్ సుందర్, ఆకుల రమేష్, బాలవేణి తిరుపతిగారు పప్పు రాంచందర్ మండల సత్యం పులి రవి తోటకూరి భాస్కర్ గాజె అశోక్ గారు సిరిపురం కుమారస్వామి మడికొండ శ్రీనివాస్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మండ లంలోని తాడిచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ నూతన కమిటీ వేసినట్లుగా తెలిపారు. అధ్యక్షురాలుగా బిర్నేని బాణమ్మ, ఉపాధ్యక్షురాలిగా పల్లెర్ల కవిత, ప్రధాన కార్య దర్శిగా స్వప్నకోశాధికారిగా ఇందారపు ప్రమీలా,ప్రచార కార్యదర్శిగా ఇందారపు స్వప్న, గౌరవ అధ్యక్షురాలుగా వినోదతోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నిక



య్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి రావు, ఉప సర్పంచ్ చెంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య బండి స్వామి,మధు,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అరూరి జన్మదిన వేడుకలు









మట్టెవాడ : వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ తన జన్మదినం సందర్భంగా భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎంఎల్ఏ ఆరూరి రమేష్ ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘన స్వాగతం పలికారు .ముందుగ శ్రీ ఆదిశంకరాచార్యుల వారి వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహామండపంలో ప్ర ధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు, వేదవిద్యార్థులతో కలసి మహదాశీర్వచనం నిర్వహించారు. తదుపరి ఈఓ శేషుభారతి ఎ మ్మె ల్యేకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరివిశాల్, కార్పొరేటర్ సిరంగి సునీలుకుమార్ , జ న్ను షీభారాణి, దేవాలయ పర్యవేక్షకులు ఏ.విజయకుమార్ సిబ్బంది కె.హరినాథ్, ఏ.కృష్ణ, టి.అశోక్, సి హెచ్. శ్యామసుందర్ తదితరులున్నారు.

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండలో మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గటిక సుష్మామహేష్, ఉప సర్పంచ్ దర్శోజు దేవేందర్,ఎంపిటిసి సుభాషిణి, బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాశంశెట్టి రఘు, ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, యాకూబ్, గొర్ల మల్లయ్య, దబ్బెట యాలాద్రి, జీడి మల్లయ్య,నాయకులు సంకినేని ధర్మరావు, పార్టీ సీనియర్ నాయకులు జీడి వలరాజు, కోల మల్లయ్య, వడ్డే మల్లయ్య,కోల చంద్రయ్య, శంకర్, రవి, మహంకాలి విష్ణు, చింటు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుని నుండి మమ్మల్ని రక్షించండి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని మాల్యా తండా గ్రామ పంచాయతీ కి చెందిన గిరిజనులు తాతల కాలం నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిని కాపాడాలని మంగళవారం స్థానిక తహసిల్దార్ కోమి అజ్మీరా కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తండావాసులు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడారు.మా తాతల కాలం నాడు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి దాదాపు ఎకరాలు 6:16 గుంటల లావుణి పట్టా భూమి తండాలోని ముగ్గురు కుల పెద్దల పేరుతో మా స్వాధీనంలోనే ఉందని, ఇందులో కొంత భాగంలో చనిపోయిన వారిని దహన కార్యక్రమాలకు, మరి కొంత భాగంలో వర్షాలు కురవాలని వానదేవునికి పూజా కార్యక్రమాలతో పాటు, మా తండా కుల దైవమైన దుర్గమ్మ తల్లికి 2004 సంవత్సరంలో దుర్గమ్మ గుడి నిర్మించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని చెప్పారు. మా స్వాదీనంలో ఉన్న భూమిపై గ్రామ సర్పంచ్ భర్త దురాలోచనతో మా భూమిలోని చెట్లను తొలగించుండగా మేము ఆపివేశామనీ తెలిపారు. ఇందుకు సర్పంచ్ భర్త కొంత భూమి పట్టా కలిగి ఉన్నానని తెలిపినందున అధికారమిస్తే అక్రమంగా మా గిరిజనుల స్వాధీనంలో ఉన్న భూమిని పట్టా చేసుకుంటావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, అక్రమంగాపట్టా చేసుకున్న పట్టాను రద్దు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను పత్రికాముఖంగా కోరారు. ఈ క్రమంలో తహసిల్దార్ కోమి అజ్మీరాను వివరణ కోరగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిపై ఎవరు ఆక్రమించుకున్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తిస్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ




నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజారోగ్యమే వైద్యుల ప్రధాన లక్ష్యమని హసన్‌పర్తి ఉన్నత శ్రేణి వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బంజరు దొడ్డి కాలనీలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్య రక్షణ కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రత్యేకంగా ఓ వైద్యుడిని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు ఇమ్మడి రాజేందర్, కందుకూరి సాయిచందు, స్థానికులు పాల్గొన్నారు.

వాట్సప్‌లో పది ప్రశ్నపత్రం చక్కర్లు

జిరాక్స్ సెంటర్ల వద్దకు పరుగులు

సెంటర్లోకి పంపిస్తున్న జవాబుచిట్టీలు



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1, వికారాబాద్ జిల్లా తాండూరులో పదవ తరగతి ప్రశ్నాపత్రం పేపర్ లీకేజీల వ్యవహారం ఒక వైపు నడుస్తుండగా, విద్యార్థుల చేతికి ప్రశ్న పత్రం ఇచ్చిన 20 నిమిషాలకే సెల్ఫోన్ ద్వారా ప్రశ్న పత్రాన్ని ఫోటో తీస్తూ, వాట్సప్ ద్వారా ప్రశ్న పత్రం షేర్ చేసుకోవడంతో, వాట్సాప్ లో ప్రశ్నాపత్రం చక్కర్లు కొడుతుంది. ప్రశ్న పత్రంలోని జవాబుల కోసం జిరాక్స్ సెంటర్ల వద్దకు విద్యార్థుల కుటుంబీకులు పరుగులు తీస్తున్న పోలీసుల ఆదేశాల మేరకు జిరాక్స్ సెంటర్లు బంద్ చేయడంతో ప్రశ్న పత్రంలోని జవాబు చిట్టీలను వెతికి సెంటర్లోకి పంపిస్తున్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి గురుకుల పాఠశాలలో ఈ ఏడాది 10 పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. విద్యార్థులకు ప్రశ్న పత్రం ఇన్విజిలేటర్లు అందియగా, విద్యార్థుల కుటుంబీకులు ప్రహరీ గోడలు దూకి సెల్ ఫోన్లో ప్రశ్నపత్రం ఫోటో తీసుకొని వాట్సప్ ద్వారా షేర్ చేసుకుంటున్నారు. పేపర్ జారీ చేసిన 20 నిమిషాల లోపే ప్రశ్న పత్రం సెల్ఫోన్లో చక్కర్లు కొడుతుంది. జవాబుల కోసం ఉరుకుల పరుగుల మీద జిరాక్స్ సెంటర్లకు వెళ్ళగా, పోలీసుల ఆదేశాలతో పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లను యజమానులు నడపడం లేదు. ప్రశ్న పత్రం ఆధారంగా అతి కష్టం మీద జవాబు చిట్టిలను పరీక్షా కేంద్రంలోకి పంపిస్తున్నారు. రాష్ట్రంలో ఒకవైపు పేపర్ లీకేజీ వ్యవహారం నడుస్తుండగా, మరొకవైపు పరీక్షా కేంద్రాలలో జోరుగా మాస్ కాపీయింగ్ నడుస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పోకిరిల బైక్ స్టాంట్లు... విద్యార్థుల పరేషాన్

పరీక్ష కేంద్రాల ముందు బైకలతో హల్‌చల్

భయాందోళనకు గురవుతున్న విద్యార్థులు, వాహనదారులు



నవతెలంగాణ-రాయపర్తి

పదవ తరగతి పరీక్ష కేంద్రాల ముం దు పోకిరిలు బైక్ స్టంట్‌లతో రెచ్చి పోవ డంతో విద్యార్థులు భ యాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గత సోమవారం పదవ తరగతి పరీక్షలు మొదలు కావడంతో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాయపర్తి ప్రభుత్వం పాఠశాల, మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు పరీక్ష రాసి బయటికి రాగానే పోకిరిలు కర్ణభేరి దద్దరిల్లెల రేసులు పెడుతూ పరీక్ష కేంద్రాల ముందు స్టంట్లు చేస్తూ హల్చల్ చేస్తున్నారు దాంతో విద్యార్థులు, రహదారిపై వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఓకే బైక్ పై త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఒకరికి ఒకరు పోటీపడుతూ పరీక్ష కేంద్రాల ముందు వెక్కిలి చేష్టలు చేస్తూ విద్యార్థులకు చిరాకు పుట్టేలా ప్రవర్తిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. కొందరు నెంబర్ ప్లేట్లు లేని బైకులతో స్టంట్లు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నారని వారు వాపోతున్నారు. పరీక్ష కేంద్రాల ముందు రోజురోజుకు బైక్ స్టాంట్లతో పెట్రేగిపోతున్న పోకిరిలపై చర్యల తీసుకోవాలని స్థానికులు,విద్యార్థులు, వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

ముమ్మరంగా సాగుతున్న అభివృద్ధి పనులు



నవతెలంగాణ-కాజీపేట

కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అడుగడుగునా అభివద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయనీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు దాస్యం వినయ భాస్కర్ అన్నారు. కాజీపేటలో పలు అభివృద్ధి పనులను మంగళవారం వి జయభాస్కర్ పరిశీలించరు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అనంతరం కాజీపేట మీడియా పార్టీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ట్రైసిటీకి ముఖద్వారమైన కాజీపేట అభివద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో అనేక నిధులు మంజూరు చేయడం జరిగింది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కాజీపేట అభివద్ధికి నోచుకోలేదు.ప్రజా రవాణా ఎక్కువ కావడంతో 40 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి అనుకొని 75 కోట్ల రూపాయలతో నూతన ఆర్వోబి బ్రిడ్జి చేయడం జరుగుతుంది. 6 కోట్లతో కాజీపేట నుంచి ఎస్బీహెచ్ కాలనీ వరకు అభివద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2.50 కోట్లతో కాజీపేట కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అభివృద్ధికి స్థానిక ప్రజలు,చిరు వ్యాపారస్తుల సహకారం అందించాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు లబ్ధిదారులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటునమ్మన్నరు..8న ప్యారడైస్ ఫంక్షన్ హాల్ లో 47, 62, 63 డివిజన్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆత్మీయ సమ్మేళనాలలో పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తలతో పాటు పార్టీ నుంచి లబ్ధి పొందిన వారందరూ పాల్గొనేలా కార్యచరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రవీందర్రావు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, నాయకులు మహిమ, సోనీ, నయీమ్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు అటవీ శాఖ అధికారుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-సుబేదారి

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అటవీ శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు హనుమకొండ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అటవీ రక్షణలో భాగంగా విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల దాడుల్లో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మరణిస్తే భారీ పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా, చాలారాష్ట్రాల్లో అసాంఘిక దాడుల్లో అటవీశాఖ సిబ్బంది మరణిస్తే పరిహారం అందేదు కాదని, కానీ తొలిసారి జి.ఓ.నెం.43, ప్రకారము పరిహారం అందించేటట్లు తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయం ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిలకు కతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. తెలంగాణకు హరితహారం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ప్రకటించిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, అన్ని ఉద్యోగ సంఘాలు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలోఅటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్ , హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్, స్టేట్ ఫారెస్ట్ సర్వీస్ అసోసియేషన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, వివిధ అటవీ శాఖ ఉద్యోగ సంఘాలు భద్రాద్రి సర్కిల్ తరపున ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎం. సందీప్ రెడ్డి, ఆధ్యక్షుడు, అసోసియేషన్ సభ్యులైన ఎస్. శ్రీనివాస రావు, ఎం. వేణు గోపాల్, బి. రాధిక, ఎస్. చలపతి రావు, పి. భిక్షపతి ,జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున బి. సాంబు పాల్గొన్నారు.